Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

P.V.Narayana
(S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 19 విశాఖపట్నం, 20 అక్టోబరు 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం: సీఎం



అమరావతి: అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "చరిత్రను తిరగరాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం.

(మిగతా 2లో)

## వికసిత్ భారత్ నిర్మాణానికి ఇదే స్ఫూర్తినిస్తోంది



దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగలా కొనసాగుతోంది. ఈ డ్రైవ్ లో స్వయంగా పార్టీకి చెందిన అగ్రనేతలంతా పాల్గొంటున్నారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ సభ్యత్వాలను నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఒడిశాలో ఆసక్తికర పరిణామం చూటుచేసుకుంది. ఒడిశాలోని సుందర్‌ఘర్ జిల్లాలో బీజేపీ ఎంపీ బైజయంత్ జే పాండా అలాగే పలువురు నేతల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సమయంలో ఓ ఆదివాసీ మహిళ బీజేపీ సభ్యత్వం తీసుకుని మరి.. రూ.100 ప్రధాని మోదీకి ఇవ్వాలంటూ అక్కడున్న నేతలను కోరింది.. దీంతో వారంతా వద్దంటూ ఆమెను వారించారు. కానీ అదేమి వినకుండా.. మోదీకి ధన్యవాదాలు తెలిపేందుకు రూ.100 తీసుకోని.. ఆయనకు ఇవ్వాల్సిందేనంటూ అక్కడున్న వారికి స్పష్టం చేసింది.. ఈ విషయాన్ని బీజేపీ బైజయంత్ జే పాండా తన ట్విట్టర్ లో షేర్ చేశారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఓ మహిళ మోదీకి ఇవ్వాలని రూ.100 ఇచ్చిందని.. ఇది భారత పరివర్తనకు ప్రతిబింబం అంటూ షేర్ చేశారు.

"ఒడిశాలోని సుందర్‌ఘర్ జిల్లాలో సభ్యత్వం కోసం ఈ ఆదివాసీ మహిళ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలియజేయడానికి నాకు రూ.100 ఇచ్చి మోదీకి ఇవ్వాలని పట్టుబట్టింది. ఆమె నేను ఏం చెప్పినా వినలేదు.. అవసరం లేదంటూ వివరణలను పక్కన పెట్టింది.. నేను చివరకు డబ్బులను తీసుకునే వరకు వాటిని తీసుకోనంటూ

(మిగతా 2లో)

## వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై ఈడీ దాడులు

విశాఖలో వైసీపీ నేత, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసం, కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. విశాఖలో ఉన్న లాసన్స్ బే కాలనీలోని ఆయన ఇల్లు, కార్యాలయంతో పాటు... మధురవాడలోని ఎంవీవీ సిటీ కార్యాలయంలో కూడా తనిఖీలు జరుగుతున్నాయి.

ఆయన ఆడిటర్ జీవీ ఇంట్లో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. మధురవాడలో భూమి కొనుగోళ్లకు సంబంధించి తనిఖీలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, ఎంవీవీ ప్రస్తుతం ఇంట్లో లేరని ఈడీ అధికారులు చెపుతున్నారు. ఎంవీవీ తెలుగులో పలు చిత్రాలను కూడా నిర్మించారు.



## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ

ఎస్.రాయవరం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధే పల్లె పండుగ కార్యక్రమం లక్ష్యమని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. యస్ రాయవరం మండలంలోని పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి అనిత పాల్గొన్నారు. రూ.8లక్షల ఉపాధి హామీ నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో ఉద్యానవనాల పెంపకంలో భాగంగా కొబ్బరి మొక్కను మంత్రి వంగలపూడి అనిత నాటారు.ఈ సందర్భంగా హోం



మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి లేదని, గ్రామాల్లో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో వందరోజుల్లోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ఒక్కరోజులోనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించామని

(మిగతా 2లో)

## విశాఖ శారదాపీఠానికి ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు



విశాఖ శారదాపీఠంకు ఏపీ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

విశాఖలో 15 ఎకరాల స్థలం విలువ రూ. 220 కోట్లు అయితే... కేవలం రూ. 15 లక్షల నామమాత్రపు ధరకు శారదా పీఠానికి గత ప్రభుత్వం ఇచ్చింది. కూటమి ప్రభుత్వ వచ్చాక ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా స్థలం అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది.

దాంతోపాటే, తిరుమల కొండపై నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీని ఆదేశించింది.

## భీమిలి జోన్ లో జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శనివారం భీమిలి జోన్ లోని 2,3 వార్డులలో కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి , ప్రధాన ఇంజనీరు శివప్రసాదరాజు, జోనల్ కమీషనరు ప్రేమ ప్రసన్న వాణి ల తో కలిసి విస్తృత పర్యటన చేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ వార్డులోని అభివృద్ధి పనుల కొరకు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ, భీమిలి జోన్ నోవోటల్ ఎదురుగా రాత్రిపూట ఆటుపోట్ల వలన రోడ్డుపైకి సముద్రపు నీరు వస్తున్నందున రోడ్డు పూర్తిగా పాడవడంతోపాటు బురద మట్టి చేరి వాహనాలు, ప్రజల రాకపోకలకు ఆటంకం కలుగుతున్నందున రోడ్డుపైకి సముద్రపు నీరు రాకుండా రక్షణ గోడ నిర్మించుటకు తగిన

(మిగతా 2లో)

## ముంచుకొస్తున్న మరో ముప్పు..

నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాత ఉత్తర తమిళనాడు తీరప్రాంతములో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టంనకు 5.8 కి.మీ ఎత్తువరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉంటుంది. వేరొక ఉపరితల ఆవర్తనం మధ్య అండమాన్ సముద్ర ప్రాంతములో సగటు సముద్ర మట్టంనకు 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నది. దీని ప్రభావంతో అక్టోబరు 21 తేదీన తూర్పు మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతములో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఈ అల్పపీడనం ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తూ అక్టోబర్ 23వ తేదీన వాయుగుండముగా బలపడే అవకాశముంది.

దీంతో పాటు తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా అల్పపీడన ప్రాంతం నుండి ఉపరితల ద్రోణి దక్షిణ కర్ణాటక, రాయలసీమ అంతర్భాగముగా దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ తీరం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ విస్తరించి ఈరోజు తక్కువగా గుర్తించబడినది. వీటి ప్రభావంతో ఉరుములు మెరుపులతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.



**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే

(మిగతా 2లో)

## ఎలిమెంటరీ స్కూలును సందర్శించిన మంత్రి లోకేష్

### నెహ్రూబజార్ ప్రాంతీయ గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నెహ్రూ బజార్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలను రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేష్... కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఎబిసిడి లు, రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేష్ ఫొటో దిగారు.

**గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ**

అంతకుముందు నెహ్రూ బజార్ ప్రాంతీయ గ్రంథాలయాన్ని మంత్రి లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.

## విద్యా పర్యాటకంతో విద్యార్థులకు విజ్ఞానం... వినోదం...

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యాటక రంగాన్ని అన్ని వర్గాల వారికీ చేరువ చేయాలనే సంకల్పంతో.. విశిష్టతలను, విశేషాలను విద్యార్థులకు తెలియ జేయాలనే ఉద్దేశంతో మూడు సెక్టార్లలో ఎడ్యుకేషనల్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా విద్యార్థులకు వినోదం, విజ్ఞానం లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యా పర్యాటకం ద్వారా విద్యార్థులకు చారిత్రక ప్రదేశాల విశేషాలు, విశిష్టతలు తెలుస్తాయని అన్నారు. ఎడ్యుకేషనల్ టూరిజంలో భాగంగా ప్రవేశ పెట్టిన నూతన విధానానికి జిల్లా కలెక్టర్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. గాయత్రీ విద్యాపరిషత్, అగనంపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో స్థానిక కలెక్టరేట్ నుంచి బయలుదేరిన విద్యా పర్యాటక ఐటెనరరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. పర్యాటక, విద్యా, ఫారెస్ట్, మత్స్యశాఖ అధికారులతో కలిసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ టూరిజంలో భాగంగా విద్యార్థుల సౌలభ్యం నిమిత్తం జిల్లాలోని వివిధ పర్యాటక కేంద్రాలను అనుసంధానం చేశామని, వాటిల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే వారికి ఉచితంగా, ప్రయివేటు విద్యా సంస్థల వారికి రూ.10 కనీస రుసుంతో ప్రవేశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.



మెరైన్ మ్యూజియం ఎడ్యుకేషనల్ టూర్లో భాగంగా సాగరతీరంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చన్నారు. సీ హారియర్ మ్యూజియం, టీయూ-167, ఐఎన్ఎస్ కురుసురా సబ్మెరైన్, మారిటైమ్ మ్యూజియంలను విద్యార్థులు సందర్శించవచ్చని గైడ్ లు విశేషాలను తెలుపుతారని వివరించారు. టైడ్ పూలింగ్కు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. దీని ద్వారా భూమి, జీవావరణ శాస్త్రంపై అధ్యయనం చేసేందుకు విద్యార్థులకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

(మిగతా 2లో)

# వచ్చే ఎన్నికల కోసం

## నేతలంతా సమాయత్తమవ్వాలి: బాబు



ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో బీజేపీ, జనసేనతో కలిసిన టీడీపీ కూటమి సూపర్ విక్టరీ సాధించిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో సీట్లు దక్కించుకుంది. అయితే... ఈ సమయంలో జమిలీ ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సమయంలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు!

అవును... హర్యానా ఎన్నికల్లో ఘన విజయం.. జమ్మూకశ్మీర్ లో పెరిగిన బలం నేపథ్యంలో కేంద్రంలోని ఎన్డీయే సర్కార్.. జమిలీ ఎన్నికల దిశగా అడుగులు వేస్తోంది! ఇటీవల చంద్రబాబు సైతం జమిలీ ఎన్నికలకు మద్దతు ప్రకటించారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే.. అభివృద్ధికి ఆటంకం ఉండదని అన్నారు. దీంతో.. త్వరలో జమిలీ ఎన్నికలు అనే చర్చ బలపడింది.

ఈ నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్డీయే సమావేశం తర్వాత పార్టీ నేతలతో సమావేశమైన చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. వచ్చే ఎన్నికల కోసం నేతలంతా సమాయత్తమవ్వాలని సూచించారు! ఇదే సమయంలో... కూటమిలోని మూడు పార్టీల పొత్తులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఇవి హాట్ టాపిక్ గా మారాయి.

అవును... సార్వత్రిక ఎన్నికలు జరిగి నాలున్నర నెలలు మాత్రమే అయిన నేపథ్యంలో.. జమిలీ ఎన్నికల చర్చ వేళ.. చంద్రబాబు రానున్న ఎన్నికలకోసం నేతలను సమాయత్తం చేసే పనులకు పూనుకున్నారని అంటున్నారు. ఈ సమయంలో... కూటమి ఐక్యత గురించి ప్రస్థావించిన ఆయన.. మూడు పార్టీల కేడర్ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.

కూటమిలో మూడు పార్టీల పొత్తు కొనసాగాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లోనూ కలిసే వెళ్లాలంటూ చంద్రబాబు ప్రతిపాదించారు. ఇదే సమయంలో... మిత్రపక్షాలను కలుపుకొని వెళ్లాలంటూ పార్టీ నేతలకు సూచించారు. కూటమిగా ఉంటేనే బలం ఉంటుందని తేల్చి చెప్పారు!

అ సంగతి అలా ఉంటే... కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్.. బాబు కేబినెట్ లో పలుశాఖలకు మంత్రిగానూ ఉన్నారు. ఇదే క్రమంలో... పరిపాలనా వ్యవహారాల్లో చంద్రబాబే తనకు స్ఫూర్తి, ఆదర్శం అని చెబుతున్నారు. దీంతో... రానున్న ఎన్నికల్లోనూ ఏపీలో కూటమిగానే పోటీ చేసే అవకాశాలున్నాయని అంటున్నారు.

ఏది ఏమైనా... రానున్న ఎన్నికల్లోనూ కలిసే ముందుకు వెళ్లాలంటూ చంద్రబాబు ఇచ్చింది ఏపీలో జనసేన, బీజేపీలకు బిగ్ ఆఫరే అని అంటున్నారు పరిశీలకులు! బాబు ఇచ్చిన ఆఫర్ ను బ్లైండ్ గా ఫాలో అయిపోతే చాలని కార్యకర్తలు చెబుతున్నారని అంటున్నారు!

# 21 న మండల సమావేశం

## ఎంపీడీవో కె.వి నరసింహారావు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల అక్టోబర్ 21న సోమవారం ఉదయం 10.30 మండల సర్వసభ్య సమావేశం జరుగునున్నదని ఎంపీడీవో కె.వి నరసింహారావు అన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి. సూరిబాబు సమక్షంలో జరుగు 14వ సాధారణ సర్వసభ్య సమావేశా కార్యక్రమాన్నికి సర్పంచులు, ఎంపీటీసీలు, మీ ప్రాంత గ్రామాల్లో గల సమస్యలను సమావేశ వేదిక దృష్టికి తీసుకువచ్చి మీ ప్రాంతాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శనివారం 2వ జోన్ లో ముడసర్లోవ ప్రాంతం లో గల హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం ఖాళీ చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని ప్రధాన ఇంజినీరు శివప్రసాద రాజు తో కలిసి పరిశీలించారు. ఆ భవనం లో అన్ని విభాగాలలో వ్యర్థాలు తోపాటు పాడుబడిన భవనం వలే అపరిశుభ్రంగా కనిపిస్తుందని, అలాగే భవనం విస్తీర్ణం, ఖాళీ స్థల విస్తీర్ణం తోపాటు భవన నిర్మాణాలు మొదలైన వివరాతో కూడిన నివేదికను సమర్పించాలని, స్కిల్ డెవలప్మెంట్ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా రాత్రిపూట కూడా సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ పి.సింహాచలంను కమీషనరు ఆదేశించారు. హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం ఖాళీ చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పూర్తిగా మరామ్మత్తులకు గురైనదని, సక్రమ పద్ధతిలో జివిఎంసికి అందించనందున వివరణ కోరుతూ హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యనికి లేఖను పంపాలని జోనల్ కమీషనరుకు ఆదేశించారు. ఆ భవనాన్ని తిరిగి వినియోగానికి అనుకూలంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిడిహెచ్ దామోదరరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థరైటిస్ అవగాహన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అక్టోబరు 12న ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం నిర్వహించుకున్న నేపథ్యంలో చాలా సాధారణమైనప్పటికీ తరచుగా తప్పుగా అర్థం చేసుకోబ చేసుకోబడే ఆరోగ్య పరిస్థితులలో ఒకటి అయిన ఆర్థరైటిస్ పై ప్రపం చం దృష్టి పడింది. కాకినాడలోని సిద్ధార్థ హాస్పిటల్లో చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఆదిత్య కృష్ణ ఈ సందర్భంగా ముందస్తుగా రోగ నిర్ధారణ, అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆర్థరైటిస్ను నిర్వహించడంలో అవగాహనతో కూడిన ఎంపికలు, మెరుగైన ఫలితాలు అనేవి ఆర్థరై టిస్తో బాధ పడుతున్న వారి జీవిత నాణ్యతను మెరుగుపరచడంలో అవగాహన ప్రాముఖ్యతను, చురుకైన చర్యలను చాటిచెబుతాయి.

**ఇంతకూ ఆర్థరైటిస్ అంటే ఏమిటి?**

ఆర్థరైటిస్ అనేది వృద్ధులను మాత్రమే ప్రభావితం చేసే ఒక పరిస్థితిగా పరిగణించబడుతుంది, అయితే వాస్తవానికి, ఆర్థరైటిస్ అనేది 100కి పైగా వివిధ కీళ్ల-సంబంధిత వ్యాధులకు ఒక గొడుగు పదం. దీని లక్షణాలు అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తాయి. కొద్దిపాటి అసౌకర్యం మొదలుకొని తీవ్ర వైకల్యం దాకా దీని లక్షణాలుంటాయి. ఆర్థరైటిస్లో అత్యంత సాధారణమైన ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్ ఉన్నాయి. వీటిలో ప్రతి ఒక్కటి కూడా దాని కంటూ ప్రత్యేక కారణాలు కలిగిఉంది. అవి శరీరంపై ప్రభావం చూపుతాయి.

ఆస్టియో ఆర్థరైటిస్ ప్రధానంగా కీళ్లు అరిగిపోవడం వల్ల వస్తుంది, ముఖ్యంగా మోకాలు, తుంటి వంటి బరువు మోసే ప్రాంతాలలో. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఆటోఇమ్యూన్ వ్యాధి. ఇక్కడ శరీ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున కీళ్లపై దాడి చేస్తుంది, వాపు, నొప్పికి కారణమవుతుంది.

ప్రతి పరిస్థితికి సమర్థవంతంగా చికిత్స చేయడానికి గాను ఈ తేడాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

# విజయవాడలో వరద బాధితులకు నగదు, దుప్పట్లు చీరలు బియ్యం సహాయం



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం, గ్లోబల్ విశ్వకర్మ ఎన్నారై అసోసియేషన్ (అమెరికా) మరియు గౌరవ దాత జవ్వాది కూర్మాచార్యులు సంయుక్తంగా విజయవాడ చిట్టినగర్ పుల్లేటికుర్తి వారి కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఇటీవలి వరదలో తీవ్రంగా నష్టపోయిన 200 మంది బాధితులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు, దుప్పటి మరియు చీర, 1400 రూపాయల విలువైన పది కేజీల బియ్యం నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం వారు నగదు, గ్లోబల్ విశ్వకర్మ ఎన్నారై అసోసియేషన్ వారు బియ్యం నిత్యవసరాలు, జవ్వాది కూర్మాచార్యులు దుప్పటి చీర పంచారు. గ్లోబల్ విశ్వకర్మ ఎన్ఆర్ఐ అసోసియేషన్ వారు ఈ కార్యక్రమాన్ని విశ్వకర్మ ఆంధ్ర తెలంగాణ సేవా సంస్థల సమాఖ్య (వత్స) సభ్య సంస్థలైన వెస్కో ట్రస్ట్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్, శ్రీనివాసా నిలయం చారిటీస్, విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం, కారుణ్య హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ల మద్దతుతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాపులూరి హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు జవ్వాది కూర్మాచార్యులు, విశ్వంలో విలీనం వ్యవస్థాపక అధ్యక్షులు పెంటా శ్రీనివాస చారి, వెస్కో ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ బంగారు శ్రీనివాస్, కోశాధికారి టేకి వరప్రసాద్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు వింజరపు గోవిందరావు, శ్రీనివాస నిలయం చారిటీస్ అధ్యక్షులు కటకం శ్రీనివాసాచారి, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ), కారుణ్య హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు గడ్డం విజయరాజు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | ఆదివారం 20 -10-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం,శరదృతువు<br>ఆశ్వయుజ మాసం |
| తిథి | : బ. తదియ ఉ. 10.44 |
| నక్షత్రం | : కృత్తిక ప. 01.44 |
| వర్జ్యం | : తె. 04.31 ల 06.03 |

# అత్యంత వైభవంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభించిన ఎరుమేలి అయ్యప్ప అన్నదాన సమారాధన సేవా ట్రస్ట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎరుమేలి అయ్యప్ప అన్నదాన సమారాధన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి ప్రెస్ ప్రక్కన, పోర్టు హాస్పిటల్ ఎదురుగా ఖాళీ స్థలంలో ప్రతీ ఏటా లాగే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప, భవాని మాల ధరించిన దీక్ష స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేటి శ్రీ రామాచార్యులు (రాంబాబు) గారు హాజరై ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ అన్న ప్రసాద వితరణన ఈనెల 19 నుండి డిసెంబర్ 2 వరకు (45 రోజులు) పాటు జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. 15 ఏళ్లుగా నిర్విరామంగా మాల ధరించిన భక్తులకు 45 రోజులు పాటు అన్న సమాధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వేలాది భక్తులకు బిక్ష ఏర్పాటు చేస్తున్నామని, దాతలు కూడా ఈ కార్యక్రమానికి అన్ని విధాలా సహకరిస్తున్నారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం: సీఎం

రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో అనాడే సైబరాబాద్లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారు"

"రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు వెల్లడించారు.

"అమరావతికి విట్, ఎస్ఆర్ఎం, అమృత్ వర్సిటీలు వస్తున్నాయి. దేశంలోని టాప్ 10 విద్యాసంస్థల బ్రాంచ్లు ఇక్కడికి రావాలి. బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరా. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలి. అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించింది. అమరావతిలో నిర్మాణ పనులు జెట్ స్పీడ్తో జరగాలి" అని చంద్రబాబు అన్నారు.

## వికసిత్ భారత్ నిర్మాణానికి ఇదే స్ఫూర్తినిస్తోంది

సమాధానం చెప్పింది. ఇది ఒడిశా.. భారత్ పరివర్తనకు ప్రతిబింబం.. జై జగన్నాథ్" అంటూ బీజేపీ ఎంపీ ఎక్స్ లో షేర్ చేశారు.

ఈ ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు.. ఇది తన మనస్సును తాకిందని.. వికసిత్ భారత్ నిర్మాణానికి ఇదే స్ఫూర్తినిస్తుందని ప్రధాని మోదీ ఎక్స్ లో షేర్ చేశారు. "ఈ ఆప్యాయత చాలా హత్తుకుంది. నన్ను ఎల్లప్పుడూ ఆశీర్వదించే మా నారీ శక్తికి నమస్కరిస్తున్నాను. వారి ఆశీస్సులు వికసిత్ భారత్ను నిర్మించేందుకు నిరంతరం కృషి చేసేందుకు నాకు స్ఫూర్తినిస్తున్నాయి." అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ

తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి వచ్చేసరికి నూతన రోడ్లు పూర్తి చేయనున్నామని, ఎన్డీయే ప్రభుత్వానికి అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళు అని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి, నాయకులు అల్లు నరసింహమూర్తి, అమలకంటి అబద్ధం, నల్లపరాజు వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, గెడ్డం బుజ్జి, కొప్పిశెట్టి వేంకటేష్, జానకి శ్రీను పాల్గొన్నారు.

## భీమిలి జోన్ లో జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజినీరును కమీషనరు ఆదేశించారు. భీమిలి చేపల బజారు ప్రాంగణం లో నూతనంగా నిర్మిస్తున్న చేపల మార్కెట్, వాణిజ్య సముదాయాల దుకాణాల నిర్మాణాన్ని పరిశీలించారు. ఆ వాణిజ్య సముదాయం పైన భీమిలి ప్రాంత ప్రజల శుభకార్యాలు చేసుకునేందుకు గానూ కార్పొరేటర్ వినతి మేరకు కళ్యాణమండపం నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, భీమిలిలో పురాతనమైన గంట స్థభం ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా ఆధునీకరించాలని, సమీపం లో నున్న ఫుట్ బాల్ గ్రౌండ్ ను పరిశీలించి దాని అభివృద్ధికి, అలాగే గొల్లల పాలెం వద్ద ఇండోర్ స్టేడియం ను పరిశీలించి దానిని పీపీపీ పద్ధతిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఫుట్ బాల్ గ్రౌండ్ వద్ద వర్షపు నీరు నిల్వ ఉంటున్నందున వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా పూర్తిస్థాయిలో కాలువలు నిర్మించేదుకు సమీపం లో స్థల పరిశీలన చేయాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమీషనరు ఆదేశించారు. ఇటీవల నూతనంగా అభివృద్ధి పరిచిన భీమిలి జోన్ కార్యాలయాన్ని సందర్శించి, అన్ని విభాగాలను పరిశీలించి కార్యాలయంలో సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కావలిసిన ఫర్నిచర్ ఏర్పాటు కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి కి కమీషనరు ఆదేశించారు.

భీమిలి మంగమారిపేట వద్ద రోడ్డు సెంటర్ మీడియన్ లో వేసిన మొక్కలు దూరం దూరంగా ఉన్నాయని గుబురుగా పెరిగే మొక్కలను దగ్గర దగ్గరగా నాటి అందంగా తీర్చిదిద్ది వాటి నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిడిహెచ్ దామోదరరావును కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు ఏడుకొండలు, విజయదుర్గ, శ్రీనివాస ప్రసాద్, ఎసిపి తిరుపతిరావు, 3వ వార్డు టిడిపి నాయకులు గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న మరో ముప్పు..

అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :-** శనివారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది.

**రాయలసీమ:-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది.

## విద్యా పర్యాటకంతో విద్యార్థులకు విజ్ఞానం... వినోదం...

జీవ వైవిధ్య పర్యటనలో భాగంగా పర్యావరణంలోని జీవరాశుల అధ్యయనాన్ని చేసే అవకాశం లభిస్తుందన్నారు. ఇందిరా గాంధీ జులాజికల్ పార్క్, కాపులుప్పాడ సమీపంలోని బయోడైవర్సిటీ పార్కును సందర్శించవచ్చని, కంబాలకొండ అభయారణ్యంలో కొన్ని ట్రెక్కింగ్ అనుభవాలను కూడా విద్యార్థులు సొంతం చేసుకోవచ్చని సూచించారు.

తీర పర్యావరణ వ్యవస్థ యాత్రలో భాగంగా ఏయూలోని జీవశాస్త్ర ప్రయోగశాలని విద్యార్థులు సందర్శించవచ్చని, మడ అడవుల పరిశోధన కేంద్రం ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా మ్యూజియం చూసే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ యాత్ర ద్వారా పర్యావరణ పరిక్షణకు ఆయా జీవులు ఏ విధంగా దోహదపడతాయో, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలనే అంశాలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా తీర ప్రాంత పరిశోధనలకు సంబంధించి మెరైన్ లైవ్ వాక్ కూడా అనుసంధానం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారిణి జ్ఞానవేణి, డీఈవో చంద్రకళ, మారిటైం బోర్డు అధికారి సుబ్బిరెడ్డి, ఫారెస్ట్, మత్స్య శాఖల అధికారులు, టూరిజం కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు, టూరిజం శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**విశాఖ సమాచారమ్**

ఆదివారం 20-10-2024

# వ్యాధి - వారి దృష్టి

1964లో నా రెండవ కుమారుడు మురళీధరకు ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధి కనిపించింది. విజయవాడలో, గుంటూరులో పేరుగల వైద్యులను సంప్రదించాము. వారు ఎక్స్రే ఫోటోలు తీసి, పరీక్ష చేసారు. శస్త్రచికిత్స అవసరం అన్నారు. రాయవెల్లూరు మిషన్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ గోపినాథ్ ఈ వ్యాధికి సంబంధించిన శస్త్రచికిత్సలో చాలా నిపుణుడనీ, ఆయనచేత ఆపరేషన్ చేయించ వలసిందని కూడా సలహా ఇచ్చారు.

మురళిని మద్రాసుకు వెంటబెట్టుకు వెళ్ళి అకాడ డాక్టరుతో సంప్రదించాను. వారుకోడా ఆపరేషన్ అవసరమేనన్నారు. అదైనా, అరునెలలు దాటకుండా, ఆ గడువులోపల చేయవలసిందని సలహా చెప్పారు. నాకు ఆప్తమిత్రులైన ఒకరిద్దరు వైద్యులు 'ఈ అపరేషన్ అంత ప్రమాదరహితం కాదనీ, ఇతరవిధాల నివారణోపాయం ఏదైనా సాధ్యమయ్యేట్టయితే దాని అనుసరించడం మంచిద'ని సూచించారు.

సందిగ్ధంలో పడ్డాను.

ఇన్నిచోట్ల, ఇంతమంది డాక్టరులు ఆపరేషన్ అవసరమని ఏకగ్రీవంగా అభిప్రాయం వెలిబుచ్చిన తరువాత, వారి సలహా త్రోసివెయ్యడం సాధ్యమా? శ్రేయస్కరమా? అయితే గత్యంతరం?

భగవంతుడి మీద భారంవేసి, రాయవెల్లూరు వెళ్ళాము. డాక్టరు గోపీనాథ్ ను సంప్రదించాము. ఆయన జాగ్రత్తగా పరీక్ష చేసి, ఆపరేషన్ అవసరమేనని, మార్గాంతరం లేదని తేల్చిచెప్పారు.

కొద్దిరోజులలో డాక్టరు గోపీనాథ్ రాయవెల్లూరు ఆస్పత్రి వదిలిపెట్టి, ఢిల్లీ వెళుతున్నాడు. వెంటనే కాకపోతే, ఆరునెలలు మించకుండా ఢిల్లీకి రావలసిందని కూడా సలహా ఇచ్చాడు.

తుదకు, ఆపరేషన్ వయిదా వెయ్యకుండా రాయవెల్లూరులోనే, గోపీనాథ్ చేతనే ఆపరేషన్ చేయించుకోవడానికి నిశ్చయం చేసుకున్నాము. అవసరమైన ఏర్పాట్లన్నీ చేశాము.

అయితే ఆపరేషన్ చేయించుకునే ముందు కంచికి వెళ్ళి, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామిని దర్శించి, వారి ఆశీస్సును పొంది రావాలనుకున్నాను. వెంటనే కారులో నేనూ, నా కుమారుడు రాయవెల్లూరు నుంచి కంచికి బయలుదేరాము. కంచి చేరేసరికి సాయింకాలమైంది.

స్వామి మఠంలో లేరు. సర్వతీర్థం సమీపాన ప్రత్యేకంగా ఒక పాకలో ఉంటున్నారు. మేము సర్వతీర్థం వెళ్ళేసరికి మసకమసగ్గా ఉంది. అనుష్ఠానాదులు ముగించుకుని స్వామి అప్పుడే పాకలో ప్రవేశించబోతున్నారు. స్వామి వెంట ఇద్దరు శిష్యులున్నారు. శిష్యుల ద్వారా మా రాక స్వామికి ఎరిగించాను.

ద్వారం తెరిచి లోపలికి వెళ్ళబోతున్నవారల్లా ఆగి, మావైపు తిరిగి, "ఏమిటి విశేషం" అన్నారు.

నా రెండవ కుమారుడు మురళీధరకు జబ్బు చేసిందని, శస్త్ర చికిత్సకై రాయవెల్లూరు ఆసుపత్రికి వచ్చామని, ఆపరేషన్ కు ముందు తమ ఆశీర్వాదం కోసం కంచి వచ్చామనీ విన్నవించాను.

"ఏమిటి జబ్బు" అని అడిగారు.

"ఊపిరి తిత్తులకు సంబధించిన వ్యాధి. 'బ్రాంక్రియాక్టాసిస్' అంటారు. ఊపిరితిత్తులలో ఎడమ వైపు మచ్చ కనిపించింది ఎక్స్రే తీస్తే" అని అన్నాను.

నకనకలాడే లాంతరు వెలుగులో, ఆ దూరాన్నించే మురళి వక్షస్థలం వైపు చూశారు స్వామి.

"జబ్బు ప్రమాదకరమైనదే అయినా, భయపడవలసిన అవసరం లేదు. ఆపరేషన్ వద్దు. మఠానికి వెళ్ళి ప్రసాదం పుచ్చుకుని, ఇంటికి వెళ్ళండి" అన్నారు. బ్రహ్మదేవుడు ఆయుర్దాయం పొడిగించాడు! ఇద్దరం స్వామికి సాగిలపడి, సెలవు పుచ్చుకుని, మఠంలో ప్రసాదం స్వీకరించి, రాయవెల్లూరు వెళ్ళి గోపీనాథ్ తో, ఆపరేషన్ వాయిదా వేస్తున్నామని చెప్పి, మద్రాసు మీదుగా విజయవాడ చేరాము.

ఇది జరిగి నేటికి(1990) 26 ఏండ్లు గడిచాయి. ప్రధాన ఆంగ్లపత్రికలో ఈ చిరంజీవి పాత్రికేయుడిగా పేరుగడించాడు. అతని వయస్సు ఇప్పుడు 54 సంవత్సరాలు. నైష్ఠిక బ్రహ్మచారి. ఇంతవరకూ మళ్ళా, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధి ఏమిటో ఎరగడు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

రైల్ కోచ్ రెస్టారెంట్స్ కొరకు ఇ-వేలం

వేలం క్యాటలాగ్ నెం. CAT-CoRe-00028

(1) లాటు నెం./క్యాటగిరి. MSS-WAT-VSKP-RCR-51-24-2 (మిసిలేనియస్-స్టాటిక్-సర్వీసస్-రైల్ కోచ్ రెస్టారెంట్)

వివరణ: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ విశాఖపట్నం రైల్వే స్టేషన్ PRS కాంప్లెక్స్ వద్ద రైల్ కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయుట, ఆపరేషన్ మరియు మేనేజిమెంట్ అయిదు సంవత్సరాల కాలం నిర్వర్తించుట.

(2) లాటు నెం./క్యాటగిరి. MSS-WAT-KRPU-RCR-16-24-1 (మిసిలేనియస్-స్టాటిక్-సర్వీసస్-రైల్ కోచ్ రెస్టారెంట్)

వివరణ: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ కోరాపుట్ జంక్షన్ రైల్వే స్టేషన్ వద్ద రైల్ కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయుట, ఆపరేషన్ మరియు మేనేజిమెంట్ అయిదు సంవత్సరాల కాలం నిర్వర్తించుట.

లాటు ప్రారంభ తేదీ & సమయం: 01.11.2024న 1100 గంటలు (రెండు వ.నెంబర్లు కొరకు). లాటు ముగింపు తేదీ & సమయం: 01.11.2024న 1130 గంటలు (వ.నెం. 1 కొరకు) & 1140 గంటలు (వ.నెం. 2 కొరకు).

కనీస పెంపుదల (%): 0.2%, లాటు స్టేటస్: డ్రాఫ్ట్ క్యాటలాగ్ నందు కొత్తది.

పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు

PR-640/P/24-25

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం సంగివలస గ్రామం లో సుఖీభవ కోలని ఎదురుగా డబల్ రోడ్ లో ఉన్న లక్ష్మి విజయ మెడికేర్ హాస్పిటల్ వద్ద, జిల్లా అందత్వ నివారణ సంస్థ విశాఖపట్నం వారి సౌజన్యంతో, గంటా శారదమ్మ హెల్పింగ్ హాండ్స్ మరియు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ వారి సహకారంతో డా.రామభద్రరాజు డా. వెంపాడ శ్రీనివాసరెడ్డి కార్యక్రమం ప్రారంభించారు ఈ శిబిరం లో 105 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 39మందికి కంటి అపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు.

కంటి నరాలు చికిత్స కోసం 2, కంటి పై పొర చికిత్స కోసం 1,కంటి నీటి కాసుల చికిత్స కోసం 2,కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు రెఫెర్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటి సేవకులు , శంకర్ ఫౌండేషన్ డాక్టర్ శ్రీనిజా గారు అప్తలమిక్ ఆఫీసర్ గంగాధర్ గారు శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆడినేటర్ వై. రాజు, నర్సింగ్ స్టాఫ్ విజయకుమార్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆడపిల్లల మాన, ప్రాణాల రక్షణలో కూటమి ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరుసగా మహిళలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. రాష్ట్రంలో మహిళలు బ్రతకాలా వద్దా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

ప్రతీ జిల్లాల్లో ఆడపిల్లలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా.. ఆడ పిల్లల మాన ప్రాణాలు రక్షించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులను రాజకీయ కక్షలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు.

సీఐ తల్లినే హత్య చేశారంటే... రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుందన్నారు. రాష్ట్రంలో రోజుకో దారుణమైన సంఘటన వెలుగుచూడ్డం బాధాకరమన్నారు.

వైయస్సార్ జిల్లాలో ఇంటర్మీడియట్ యువతి కిడ్నాప్, హత్యాయత్నం దుర్మార్గమని... ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.

మరోవైపు నిన్న జరిగిన కర్నూలు అశ్విని ఘటనపై పోలీసులు వాస్తవాలు తేల్చాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ ను అరికడతామని చెప్పిన హోమ్ మంత్రి ఏం చేస్తున్నారని నిలదీశారు.

హిందూపురంలో అత్తా కోడళ్లపై అత్యాచారం చేస్తే కనీసం స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ, హోమ్ మంత్రి అనిత ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని నిలదీశారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేవని... కానీ ప్రభుత్వం మాత్రం మహిళల రక్షణను పూర్తిగా గాలికొదిలేసిందని ఆమె మండిపడ్డారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని, రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన నగరంలోని ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ఈ.ఎన్. టి. ఆసుపత్రులను అకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ కంటి ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఈ.ఎన్. టి. ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వివిధ విభాగాల వైద్యాధికారులతో వైద్య సేవలు, అభివృద్ధి చర్యలపై మాట్లాడారు.

పర్యటనలో ఆయన వెంట డి.ఎం., హెచ్. ఓ. జగదీశ్వర రావు, ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

# ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించాలి





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఉత్పత్తి అయ్యే వస్తువులకు బ్రాండింగ్ కల్పించి, ఎగుమతులు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించి, ఎగుమతులను ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను విలువ ఆధారత ఉత్పత్తులుగా మార్చి విక్రయించుట ద్వారా ఆదాయం పెంపొందించాలన్నారు. ఉద్యాన శాఖకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచాలని, రైతులకు కావలసిన సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల పండించిన పంటలకు మంచి ధర లభించేలా మార్కెటింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎఫ్. పి. ఒ., ఉద్యాన శాఖ అధికారులు రైతులకు అధిక లాభాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఆయిల్ ఫామ్ లక్ష్యం 245 హెక్టర్ ఇవ్వగా 335 హెక్టార్స్ పూర్తి చేసి 137 శాతం, బొప్పాయి, జామ, జీడి మొదలగు పంటల సాగు లక్ష్యం 100 హెక్టార్స్ కాగా 127.4 హెక్టర్స్ పూర్తి చేసి 127% సాధించినట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు

# వాతావరణ మార్పులు అందరిపై ప్రభావం చూపుతున్నాయి: సీజేఐ జస్టిస్ చంద్రచూడ్



మత్స్యకారులు, రైతులు, సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్లై రచించిన 'ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ ఇండియా' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుతం అక్టోబర్, డిసెంబర్‌లో వర్షాలు కురుస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రాష్ట్రంతో పాటు ప్రజలు కలిసి పని చేయాలన్నారు.

వాతావరణంలో మార్పులతో అన్ని వర్గాలు నష్టపోతున్నాయన్నారు. వాతావరణ మార్పు సంపన్నులను మాత్రమే ప్రభావితం చేయడం లేదని, సమాజంలోని వారందరికీ నష్టమే అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఏ రాష్ట్ర పర్యావరణాన్ని పరిరక్షిస్తుందన్నారు. అడవులను, వన్యప్రాణులను రక్షించాలని నిర్దేశిస్తుందన్నారు. ఆర్టికల్ 51ఏ(జీ) ప్రకృతిని రక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని చెబుతోందన్నారు.

ప్రకృతి గురించి పొందిన జ్ఞానాన్ని, మన గతంలోని పాఠాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు.

# డిఆర్ఎం సమీక్షించిన భద్రత మరియు మౌలిక సదుపాయాల పనులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సౌరభ్ ప్రసాద్, ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్ కుమార్ గుప్తా మరియు భద్రత, సివిల్ ఇంజనీరింగ్, సిగ్నల్ & టెలికాం, మెకానికల్, ఎలక్ట్రికల్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, ఆపరేషన్స్ తదితర విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు లెవల్ క్రాసింగ్‌లో క్షుణ్ణంగా భద్రతా తనిఖీని చేపట్టారు. కొత్తవలస- కోరాపుట్-రాయగడ లైన్‌లోని స్టేషన్‌లలో గేట్లు మరియు సౌకర్యాల తనిఖీలు రెండు రోజుల పాటు అంటే 18 & 19 అక్టోబర్-2024. ఈ తనిఖీలో సేఫ్టీ ఆడిట్, కొనసాగుతున్న డబుల్ లైన్ పనులు, ప్రయాణికుల సౌకర్యాలు, అమృత్ భారత్ స్టేషన్ పనుల పురోగతిని సమీక్షించారు.

డిఆర్ఎం కొత్తవలస-కోరాపుట్ సెక్షన్‌లోని లెవల్ క్రాసింగ్ గేట్ల కెకె-2, కెకె-13 గేట్‌ల భద్రత ఆడిట్‌ను నిర్వహించింది మరియు సేఫ్టీ ప్రొటోకాల్ మరియు వారి నైపుణ్యానికి సంబంధించిన వివిధ అంశాలలో వారి నైపుణ్యాలు మరియు పరిజ్ఞానాన్ని అంచనా వేయడానికి గేట్‌మెన్ మరియు సిబ్బందితో సంభాషించారు.

డిఆర్ఎం కోరాపుట్, దమంజోడి రైల్వే స్టేషన్లలో 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జిల పరిశీలన, క్లిష్టమైన ప్రాంతాలు మరియు యార్డుల యొక్క వివరణాత్మక పరిశీలనతో సహా అమృత్ స్టేషన్ పనుల పురోగతిని సమీక్షించడానికి, కార్యాచరణ మెరుగుదలలు మరియు స్టేషన్ భవనం యొక్క భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలను నొక్కిచెప్పారు. శ్రీ సౌరభ్ ప్రసాద్ దమంజోడి స్టేషన్‌లోని క్రూ లాబీని పరిశీలించారు, దమంజోడి & లక్ష్మీపూర్ స్టేషన్‌లలో కొత్త స్టేషన్ భవనం నిర్మాణం మరియు అదనపు ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు పురోగతిని సమీక్షించారు.

డిఆర్ఎం విభాగం యొక్క విండో-ట్రైలింగ్ తనిఖీని కూడా నిర్వహించింది, ప్రస్తుతం జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది మరియు ఈ విభాగంలో డబుల్ లైన్ పనుల పురోగతిని సమీక్షించింది. ఈ తనిఖీ విభాగం అంతటా భద్రతా ప్రమాణాలు, వివిధ సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

# జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కేబినెట్ తీర్మానం



జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఒమర్ అబ్దుల్లా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం తెలిపారు. రాష్ట్ర హోదా అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లడానికి ఈ కేబినెట్ సమావేశం అంగీకారం తెలిపింది. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన అంశంపై కేంద్రంతో చర్చించేందుకు సీఎం ఒమర్ అబ్దుల్లా త్వరలో ఢిల్లీ వెళతారని అధికారులు తెలిపారు.

నవంబర్ 4న తొలి శాసన సభ సమావేశం జరగనుంది. ఈ మేరకు కేబినెట్ సమావేశం నిర్ణయించింది. ప్రొటెం స్పీకర్‌గా ముబారిక్ గుల్‌ను నియమించేందుకు కేబినెట్ సిఫారసు చేసింది. పూర్తిస్థాయి స్పీకర్‌ను ఎన్నుకునే వరకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**విశాఖ సమాచారమ్**

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345, 8247526179

# రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు



పియర్ ఫ్రూట్ Pear అనేది పోషక విలువలు అధికంగా ఉండే రసభరితమైన పండు. పియర్ పండులో పుష్కలమైన తినుబండారు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి, ఇవి శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పియర్ పండును తినడం వల్ల పొందగల ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు కొన్ని చూద్దాం.

**1. ఫైబర్ అధికం** :పియర్ పండులో విపరీతంగా ఉన్న ఫైబర్, ముఖ్యంగా అవిసోలబుల్ ఫైబర్, జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. క్రమబద్ధమైన మలప్రసవాన్ని కలిగిస్తుంది, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుంది.

**2. ఇమ్యూనిటీ మెరుగుదల:**పియర్ పండులో విటమిన్ C మంచి మోతాదులో ఉంటుంది. ఈ విటమిన్ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ లాగా పనిచేస్తుంది, ఇది ఇమ్యూన్ సిస్టమ్ ను బలోపేతం చేసి, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో విటమిన్ C కీలక పాత్ర పోషిస్తుంది.

**3. హృదయ ఆరోగ్యం:**పియర్ పండులో ఉన్న పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది, ఇది హృదయ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫైబర్ కూడా రక్త నాళాల్లో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది, దీంతో హృదయానికి ఆరోగ్యకరమైన రక్త ప్రసరణ జరుగుతుంది.

**4. బరువు నియంత్రణ** :పియర్ పండులో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పొట్ట నిండిన భావాన్ని కలిగించడంతో తినే ఆహారం పరిమితంగా ఉండటానికి సహాయపడుతుంది. అందువల్ల బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు దీన్ని వారి ఆహారంలో చేర్చుకోవచ్చు.

**5. విటమిన్ K తో ఎముకల ఆరోగ్యం** :పియర్ పండులో విటమిన్ K కొంత మోతాదులో ఉంటుంది. ఈ విటమిన్ ఎముకల ఆరోగ్యం కోసం అవసరమైనదిగా గుర్తించబడింది. విటమిన్ %ఖ% కొరత ఉన్నప్పుడు ఎముకలు బలహీనపడటానికి అవకాశం ఉంటుంది, అందువల్ల పియర్ పండును తినడం ద్వారా ఎముకలు బలంగా ఉండటానికి సహాయం చేయవచ్చు.

**6. చర్మ ఆరోగ్యం** :విటమిన్ C వంటి యాంటీ ఆక్సిడెంట్లు పియర్ పండులో ఉండటంతో, ఇది చర్మం కోసం చాలా ఉపయోగకరం. ఇది శరీరంలోని ఉచ్ఛ్వాసక రోగకారకాలను free radicals తొలగించి, చర్మం కాంతివంతంగా, ఆరోగ్యకరంగా ఉండటానికి సహాయపడుతుంది.

7. బ్లడ్ షుగర్ నియంత్రణ
పియర్ పండులోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి మంచిది, ఎందుకంటే పియర్ తినడం వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండి, రక్తంలో చక్కెర స్థాయులు తగ్గించబడతాయి.

**8. నిర్జలీకరణ నివారణ** :పియర్ పండులో 80% పైగా నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి సహాయపడుతుంది, ముఖ్యంగా వేడి వాతావరణంలో ఈ పండు తినడం మంచిది.

**9. ఐరన్ శోషణకు సహాయం** :విటమిన్ C ఐరన్‌ను శరీరం శోషించడంలో సహాయపడుతుంది. ఈ పండు తరచుగా తింటే రక్తహీనత నివారణలో సహాయపడుతుంది. పియర్ పండును ఆహారంలో చేర్చడం వల్ల మొత్తం శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# ఈ కూరగాయను రోజు ఒక్కటి తింటే చాలు



ఆరోగ్యమే మహా భాగ్యం. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. సరైన మోతాదులో పోషకాలతో కూడిన సాత్విక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**02**కూరగాయలు, ఏదైనా చైనీస్ వంటకం, సలాడ్ లేదా హల్వా తయారీలో క్యారెట్‌లను ఉపయోగిస్తారు. క్యారెట్లు ఇప్పుడు చలికాలంలోనే కాకుండా ఏడాది పొడవునా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి.

కూరగాయలు, ఏదైనా చైనీస్ వంటకం, సలాడ్ లేదా హల్వా తయారీలో క్యారెట్‌లను ఉపయోగిస్తారు. క్యారెట్లు ఇప్పుడు చలికాలంలోనే కాకుండా ఏడాది పొడవునా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి.

**03**పోషకాహార నిపుణుడు దివ్య నాజ్ స్థానిక 18తో మాట్లాడుతూ క్యాన్సర్‌ను నివారించడం, కంటిని ఆరోగ్యంగా ఉంచడంలో క్యారెట్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. పొటాషియం, క్యాల్షియం వంటి మినరల్స్ పుష్కలంగా క్యారెట్ లో ఉండటం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

పోషకాహార నిపుణుడు దివ్య నాజ్ స్థానిక 18తో మాట్లాడుతూ క్యాన్సర్‌ను నివారించడం, కంటిని ఆరోగ్యంగా ఉంచడంలో క్యారెట్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. పొటాషియం, క్యాల్షియం వంటి మినరల్స్ పుష్కలంగా క్యారెట్ లో ఉండటం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

04క్యారెట్‌లో విటమిన్ ఎ, సి, బి6 పుష్కలంగా ఉన్నాయి. ఈ విటమిన్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. కాబట్టి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

క్యారెట్‌లో విటమిన్ ఎ, సి, బి6 పుష్కలంగా ఉన్నాయి. ఈ విటమిన్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. కాబట్టి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**05**క్యారెట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి క్యారెట్ తినడం వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. ఇది శరీరం నుండి పేరుకుపోయిన కాలుష్య కారకాలను తొలగిస్తుంది.

క్యారెట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి క్యారెట్ తినడం వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. ఇది శరీరం నుండి పేరుకుపోయిన కాలుష్య కారకాలను తొలగిస్తుంది.

**06**క్యారెట్‌లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ల్యూటిన్, జియాక్సంతిన్ అనే కెరోటినాయిడ్స్ కూడా ఉంటాయి. ఇది హానికరమైన కిరణాల నుండి కళ్లను రక్షిస్తుంది.

క్యారెట్‌లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ల్యూటిన్, జియాక్సంతిన్ అనే కెరోటినాయిడ్స్ కూడా ఉంటాయి. ఇది హానికరమైన కిరణాల నుండి కళ్లను రక్షిస్తుంది.

07క్యారెట్లు శరీరంలో కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఈ కొల్లాజెన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది సూర్యుని యొక్క అతినీలలోహిత కిరణాల నుండి చర్మ కణాలను కూడా రక్షిస్తుంది.

క్యారెట్లు శరీరంలో కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఈ కొల్లాజెన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది సూర్యుని యొక్క అతినీలలోహిత కిరణాల నుండి చర్మ కణాలను కూడా రక్షిస్తుంది.

# చియా విత్తనాలను పాలతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా?

చియా విత్తనాలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలలో ఒకటి. ఇవి పుష్కలంగా పోషకాలు కలిగి ఉండటంతో ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా, చియా విత్తనాలు ఫైబర్, ప్రొటీన్, ఒమేగా-3 ఫ్యాటీ ఆసిడ్లు, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లలో సమ ృద్ధిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడం, జీర్ణశక్తి మెరుగుపరచడం, హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. చియా విత్తనాలను పాలతో తీసుకోవడం గురించి చూస్తే, ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా సురక్షితంగా కూడా ఉంటుంది.



**1. పాలతో చియా విత్తనాలు - మంచి పోషక కలయిక**
పాలల్లో కాల్షియం, ప్రోటీన్‌లో సమ ృద్ధిగా ఉంటాయి, అలాగే వాటిలో విటమిన్ డి కూడా ఉంటుంది. చియా విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్, మరియు ఒమేగా-3 ఫ్యాటీ ఆసిడ్లు సమ ృద్ధిగా కలిగి ఉంటాయి. ఈ రెండు పదార్థాలను కలిపి తీసుకోవడం వలన శరీరానికి పుష్కల పోషకాలు అందుతాయి. పాలలో చియా విత్తనాలను కలిపి తీసుకోవడం శరీరానికి ఆహారంలోని అవసరమైన ప్రొటీన్, కాల్షియం , ఇతర విటమిన్లను సులభంగా అందిస్తుంది.

**2. జీర్ణమస్యలు తగ్గుతాయి:**చియా విత్తనాలు నీటిలో లేదా పాలలో నానబెట్టినప్పుడు జెల్ లాంటి పదార్థంగా మారుతాయి. ఇది జీర్ణ్యవస్థకు స్నిగ్ధతను అందిస్తుంది, దీనివల్ల మలబద్ధకం, గ్యాస్, ఇతర జీర్ణసంబంధిత సమస్యలు తగ్గుతాయి. పాలు కూడా జీర్ణక్రియకు సహాయపడతాయి. కాబట్టి, చియా విత్తనాలను పాలతో తీసుకోవడం జీర్ణసమస్యల నివారణలో సహాయపడుతుంది.

**3. బరువు తగ్గడంలో సహాయపడతాయి** చియా విత్తనాలు ఎక్కువ కాలం పాటు త ృప్తిని కలిగించే ఫైబర్‌లో ఉన్నందున, ఆకలిని తగ్గించి, ఎక్కువ కాలం నిండిన ఫీలింగ్‌ని ఇస్తాయి. పాలలో ప్రోటీన్ కూడా ఉన్నందున ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. రోజూ పాలతో చియా విత్తనాలు తీసుకుంటే శరీరానికి తక్కువ కాలరీలు అందించి బరువు తగ్గడంలో సహాయపడతాయి.

**4. ఎముకల ఆరోగ్యం** :చియా విత్తనాలు, పాలు రెండూ కాల్షియం పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం. పిల్లలు, వృద్ధులు, లేదా ఎముకలకు సంబంధించి సమస్యలు ఉన్నవారు ఈ కాంబినేషన్‌ను ఉపయోగించడం వలన ఎముకలు బలపడతాయి.

**5. శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి:** పాలు , చియా విత్తనాలలో ఉన్న ప్రోటీన్ మరియు ఇతర పోషకాలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇది రోజులో తక్షణ శక్తి అవసరమయ్యే సమయంలో మంచి ఎంపికగా ఉంటుంది. ఉదయాన్నే లేదా వ్యాయామం తర్వాత పాలలో చియా విత్తనాలు కలిపి తాగడం వలన శక్తి స్థాయిలు పెరుగుతాయి.

**6. హ ృదయ ఆరోగ్యం:**చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆసిడ్లు సమ ృద్ధిగా ఉంటాయి, ఇవి హ ృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పాలలో కూడా ఈ ఫ్యాటీ ఆసిడ్లు కొంతమేర ఉంటాయి. పాలతో చియా విత్తనాలను తీసుకోవడం వలన రక్తపోటు తగ్గుతుంది, అలాగే హ ృదయ సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

**7. దుష్ప్రభావాలు?** :పాలతో చియా విత్తనాలను తీసుకోవడం సాధారణంగా సురక్షితమే. అయితే, కొంతమందికి పాలు లేదా చియా విత్తనాలకు అలెర్జీ ఉంటే, వీటిని మితంగా తీసుకోవడం మంచిది. అలాగే, చియా విత్తనాలు ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వలన కడుపు సమస్యలు రావచ్చు, కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది.

పాలతో చియా విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను అందిస్తుంది. ఇది శరీరానికి అవసరమైన పోషకాలు, జీర్ణశక్తి మెరుగుదల, ఎముకల బలం మరియు

# ప్రదక్షిణలు చేయడం వలన కలిగే ఫలితం !

దేవాలయానికి ఎప్పుడు వెళ్లినా కాస్తంత తీరిక చేసుకుని వెళ్లాలని పెద్దలు చెబుతుంటారు. ఎందుకంటే మనసులో భగవంతుడిని నిలుపుకోవడానికీ ... ఆయన నామాన్ని స్మరిస్తూ ప్రదక్షిణలు చేయడానికీ ... కనులారా దైవాన్ని దర్శించడానికీ ... తీర్థప్రసాదాలు స్వీకరించిన తరువాత కాసేపు అక్కడ కూర్చుని భగవంతుడిని తలచుకోవడానికి కొంత సమయం అవసరమవుతుంది.

అలా కాకుండా హడావిడిగా ఆలయ దర్శనం చేయడం వలన, ఏ మనశ్శాంతినైతే ఆశిస్తామో అదే లభించకుండాపోతుంది. గుడికి వెళ్లివస్తే ఒక పనైపోతుందని అనుకుంటే, ఆ దర్శనం వలన ఎలాంటి ఫలితం లభించదని అర్థంచేసుకోవాలి. అంకితభావంతో భగవంతుడి పాదాలపై మనసునీ ... దృష్టిని నిలిపి ఆయనని సమీపించే ప్రయత్నం చేసినప్పుడే దర్శనం వలన సంతోషం ... సంతృప్తి కలుగుతాయి.

కొంతమంది పనుల వత్తిడి కారణంగా వెంటనే తిరిగి వెళ్లి పోవాలనే ఉద్దేశంతో, ప్రదక్షిణలు చేయకుండానే నేరుగా ముఖమంటపంలోకి వెళ్లి దైవదర్శనం చేసుకుంటూ ఉంటారు. ప్రదక్షిణ వలన జన్మజన్మల పాపాలు నశిస్తాయనీ, విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని చెప్పబడుతోంది. ప్రదక్షిణలు చేయనివాళ్లు పాపాలను ప్రక్షాళన చేసుకునే అవకాశాన్నీ, పుణ్యఫలాలను అందుకునే అదృష్టాన్ని కోల్పోయినట్టు అవుతుంది.

అందువలన ఆలయానికి వెళ్లగానే కాళ్లు కడుక్కుని ... నీరు పుక్కిలించి ... తలపై కాసిన్ని నీళ్లు చల్లుకుని ముందుగా ప్రదక్షిణలు చేయాలి. అడుగుల శబ్దం రాకుండా నిదానంగా ప్రదక్షిణలు పూర్తిచేసిన తరువాతనే దైవదర్శనం చేసుకోవాలి. భగవంతుడి సన్నిధిలో నిలబడే అర్హతను ప్రసాదించేవి ప్రదక్షిణలేననే విషయాన్ని మరిచిపోకూడదు.

# తల్లిదండ్రుల సేవా ఫలితం

తల్లిదండ్రులను ఇంట్లో నుంచి గెంటేసి ... భార్యను దూరం చేసుకుని ... వేశ్య చేతిలో మోసపోయిన పుండరీకుడు ఊరు విడిచి వెళ్లిపోతాడు. నిరాశా నిస్పృహలతో అనేక ప్రాంతాలు తిరుగుతూ, అలసిపోయి 'కుక్కుట మహర్షి' ఆశ్రమ సమీపానికి చేరుకుంటాడు. అదే సమయింలో గంగ ... యమున ... సరస్వతి కలిసి కుక్కుట మహర్షి ఆశ్రమానికి వస్తారు. ఆశ్రమానికి అవసరమైన పనులు చేసి మహర్షి పాద స్పర్శచే తమ పాపాలను కడిగేసుకుని పరిశుద్ధులవుతారు.

అక్కడి నుంచి వాళ్లు బయలుదేరుతూ పుండరీకుడి కంటపడతారు. ఆ ముగ్గురి అందచందాలు చూడగానే అతనికి పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్టు అవుతుంది. పుండరీకుడు ఒక్కసారిగా మీదకి రావడంతో, ఆ ముగ్గురూ బెదిరిపోయి మహర్షి ఆశ్రమంలోకి ప్రవేశించి అదృశ్యమవుతారు. వారి వెనుకే ఆశ్రమంలోకి పరిగెత్తుకు వస్తాడు పుండరీకుడు. ఆ సమయంలో కుక్కుట మహర్షి తన తండ్రికి పాదసేవ చేస్తుంటాడు.

ఆశ్రమంలోకి వచ్చిన అతివలు కనిపించక పోవడంతో, వారిని గురించి కుక్కుట మహర్షిని అడుగుతాడు పుండరీకుడు. తండ్రి పాదసేవలో నిమగ్నమైన మహర్షి ఆ మాటలు వినిపించుకోడు. అది అవమానంగా భావించి ఆవేశంతో మహర్షిని తన్నడానికి వస్తాడు పుండరీకుడు. అంతే అతని కాళ్లు చచ్చుబడిపోవడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోతాడు. తాను అంతలా ప్రవర్తించినా మహర్షి ప్రశాంతంగా వుండటం చూసి సిగ్గుపడతాడు. తన తప్పును మన్నించమని మహర్షిని పాదాలపై పడతాడు.

కామంతోను ... అహంకారంతోను కళ్లు మూసుకుపోయిన అతనికి అది దైవం విధించిన శిక్షగా చెబుతాడు మహర్షి. తల్లిదండ్రుల సేవ వలన సమస్త దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందనీ, వాళ్ల మనసుకి కష్టం కలిగించిన వారికి దుర్గతులు తప్పవని అంటాడు. తల్లిదండ్రుల సేవలో తరించినప్పుడే అతనికి తిరిగి కాళ్లు వస్తాయని సెలవిస్తాడు. పశ్చాత్తాపంతో కన్నీళ్ల పర్యంతమైన పుండరీకుడు, మహర్షి హితవును పాటించడానికి నిర్ణయించుకుని అక్కడి నుంచి బయలుదేరుతాడు.

# హనుమంతుడి పేరు వెనుక కథ

హనుమంతుడు ఎంతటి పరాక్రమవంతుడో .. ఎంతటి జ్ఞాన సంపన్నుడో .. అంతటి వినయశీలి. అనుక్షణం రామనామ స్మరణ చేస్తూ .. తనని సేవించే భక్తులను ఆయన కటాక్షిస్తూ ఉంటాడు. అలాంటి హనుమంతుడికి ఆ పేరు రావడం వెనుక పురాణ సంబంధమైన కథ ఒకటి వుంది. పూర్వం దేవలోకానికి చెందిన 'పుంజికస్థల' అనే అప్సరస, శాపం కారణంగా భూలోకాన 'అంజన' పేరుతో జన్మిస్తుంది. యవ్వనంలోకి అడుగుపెట్టిన ఆమె, వానరుడైన 'కేసరి'కి భార్య అవుతుంది. వాయుదేవుడి వరప్రసాదం కారణంగా ఒక మగబిడ్డకు జన్మనిస్తుంది.

వాయు పుత్రుడు కావడం వలన ఆ బాలుడు ఆకాశమార్గాన ప్రయాణించే శక్తిని పొందుతాడు. ఒక రోజున ఆయన సూర్యుడిని చూసి అదొక ఫలమని భావించి .. అక్కడికి దూసుకుపోతుంటాడు. 'రాహువు' ద్వారా ఈ విషయం తెలుసుకున్న 'దేవేంద్రుడు' .. తన వజ్రాయుధాన్ని ఆ బాలుడిపై ప్రయోగిస్తాడు. దాంతో అక్కడి నుంచి పడిపోయిన ఆ బాలుడికి ఎడమ 'దవడ' విరుగుతుంది. హనుములు అంటే 'దవడలు' అని అర్థం. హనువు విరిగిన కారణంగానే ఆయనకి హనుమంతుడు అనే పేరు వచ్చింది. ఆ తరువాత ఆయన సూర్యభగవానుడిని ఆశ్రయించి సకల శాస్త్రాలను అభ్యసించడం, సీతాన్వేషణలో శ్రీరాముడికి సహకరించడం తెలిసిందే. హనుమంతుడికి తమలపాకులతో ఆకు పూజ చేయించి .. అప్పాలు నైవేద్యంగా సమర్పించడం వలన, ఆయన ప్రీతి చెందుతాడని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

# దుఃఖాన్ని తొలగించే దివ్యక్షేత్రం

ఆలయ దర్శనం వలన మానసిక ప్రశాంతత లభిస్తుంది ... ఫలితంగా సరైన ఆలోచనా ధోరణి అలవడుతుంది. సరైన ఆలోచనా విధానం మంచి నిర్ణయాలు తీసుకునేలా చేస్తుంది. మంచి నిర్ణయాలు జీవితాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి పథంలో నడిపిస్తాయి. ఈ కారణంగా కొందరు వైష్ణవ ఆలయాలకి .. మరికొందరు శివాలయాలకి .. ఇంకొందరు శక్తి ఆలయాలకి వెళుతూ వుంటారు.

ఇక ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ భగవంతుడికి సమీపంగా తీసుకువెళ్ళేది గురువే కనుక, గురుక్షేత్రాలను దర్శించే వారి సంఖ్య కూడా ఎక్కువగానే వుంటుంది. అయితే ఇలా తమ ఇష్ట దేవతలను దర్శించుకోవడం కోసం భక్తులు వివిధ క్షేత్రాలకు తిరగవలసిన పనిలేకుండా ఒక క్షేత్రాన్ని దర్శిస్తే సరిపోతుంది. అదే కృష్ణా జిల్లాలోని 'జనార్ధనపురం'. ఈ క్షేత్రం ఓ ఆలయాల సముదాయంగా చెప్పుకోవచ్చు. ఇక్కడ అడుగుపెట్టగానే హరిహరులు ... వారి సుతుడుగా చెప్పబడే అయ్యప్పస్వామి ... గణపతి ... హనుమంతుడు కనిపిస్తూ వుంటారు.అష్టాదశ శక్తి పీఠాల్లోని అమ్మవారి రూపాలను ఈ క్షేత్రంలో ఒకే వేదికపై దర్శించవచ్చు. ఇక ఆది శంకరాచార్యులు .. బ్రహ్మంగారు .. రాఘవేంద్రస్వామి .. రమణ మహర్షి .. శిరిడీ సాయిబాబా విగ్రహాలు ఒకే వరుసలో కొలువై వుంటాయి. అష్టలక్ష్ములు ... నవగ్రహాలు ప్రత్యేక వేదికలపై దర్శనమిస్తూ వుంటారు. ఇంతటి విశిష్టతను సంతరించుకున్న ఈ క్షేత్రం, దర్శన మాత్రం చేతనే దుఃఖాన్ని దూరం చేస్తుందని చెబుతుంటారు.

**నేను ప్రార్థిస్తే దేవుడు నన్ను ఇష్టపడతాడు.**
**కానీ నేను పనిచేస్తే భగవంతుడు నన్ను గౌరవిస్తాడు.**
**సంతోషంగా ఉండటం చాలా సులువైన సంగతే.**
**కానీ నిరాడంబరంగా ఉండటం మహా కష్టమైన విషయం.**
**లోకంలో ఏదైనా మన దగ్గరికి వస్తుంది.**
**కాకపోతే దాన్ని అందుకోగల సామర్థ్యం మనలో ఉండాలి.**

**రవీంద్రనాథ్ టాగోర్**

# నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఛలో ఆర్ఎం ఆఫీస్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా నందు గల అపరిష్కృత సమస్యలు ఎపిపిటిడి అధికారులు అధికారంతో సంస్థను నష్టపరిచే విధంగా చర్యలు చేయడం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా సమస్యలు సృష్టించి తద్వారా ఉద్యమంలోనికి నెట్టే విధంగా ఏకపక్ష నిర్ణయాలు చేపట్టడం లాంటి విధానాలపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఈరోజు శుక్రవారం మధ్యాహ్నం ఛలో ఆర్ఎం ఆఫీస్ కార్యక్రమం ఏర్పాటు జరిగింది.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోశాధికారి పి.వి.వి.మోహన్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా పి.వి.వి.మోహన్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలతో కార్మికుల పైన కార్యకర్తల పైన చూపిస్తున్న వ్యత్యాస ధోరణిలు టి. టి. ఐ లు రాస్తున్న అక్రమ కేసులు పైన షెడ్యూల్స్ రద్దు అనేక రూట్లు పక్క డిపోలకు ట్రాన్స్ఫర్ చేయడం పైన కార్మికులకు రావలసిన ఆర్థిక అంశాలు స్పెషల్ గ్రేడ్ వార్షిక ఇంక్రిమెంట్ లు నైట్ ఔట్ లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న దానిపై ఈరోజు వరకు 1/2019 సర్క్యులర్ అమలు చేయకుండా అక్రమంగా ఇస్తున్న చార్జీషీట్లు అక్రమ పనిష్మెంట్ ల పైన దాదాపు 70రోజులుగా నిరసనలు జరుగుతున్నాయన్నారు. రోజురోజుకీ విశాఖ బస్టాండ్ చుట్టూ పెరుగుతున్న ప్రైవేటు అక్రమ వాహనాలు గురించి డిపిటిఓ పట్టించుకోకపోవడంపై దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా అధ్యక్షులు రాఫీల్ అనకాపల్లి జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ జిల్లా చైర్మన్ ప్రాన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, నీలకంఠం, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వి.యస్.ఆర్.మూర్తి ఎ.కె.శివాజీ గాజువాక డిపో సెక్రటరీ పి.శంకరరావు వాల్తేర్ డిపో అధ్యక్ష కార్యదర్శులు పతి,వసంతరావు సీనియర్ నాయకులు సురేష్ నాయుడు విచ్చేసి ఉద్యమం యొక్క ఆవశ్యకత గూర్చి విపులంగా తెలియజేసారు. డివిజన్ చైర్మన్ రమణ మాజీ రాష్ట్ర కార్యదర్శులు కె.చిట్టిబాబు సత్యవతి విజయనగరం డిపో సెక్రటరీ మౌళి సింహాచలం డిపో అధ్యక్ష కార్యదర్శులు నాయుడు,రాజు మద్దిలపాలెం డిపో అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర రావు, చిన్న,స్టీల్ సిటీ కార్యదర్శి సాయిరాం మధురవాడ డిపో అధ్యక్ష కార్యదర్శులు రాజు బంగారు బాబు గాజువాక మాజీ ప్రెసిడెంట్ సంజీవి మరియు వివిధ స్థాయి నాయకులుముఖ్య కార్యకర్తలు భారీ స్థాయిలో మహిళలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 30 వార్డ్ లో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం దక్షిణ నియోజకవర్గ పరిధిలో 30 వార్డ్ లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ,జోనల్ కమిషనర్ శ్రీ మల్లయ్య నాయుడు గారు ప్రభుత్వ సిబ్బంది తో కలసి ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు వార్డ్ లో పర్యటించారు. వార్డు లో చంద్ర బాబు నాయుడు కాలనీ నుంచి ప్రారంభమై వార్డ్ లో వున్న అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల వద్దకు వెళ్లి, వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు నాయుడు కాలనీలో మంచినీటి ఇచ్చే సమయాన్ని పెంచాలని, ద్రోణంరాజు నగర్ లో సామాజిక భవనం ఆధునికరించి , అభివృద్ధి చేయాలని, వీధిలైట్లు సమస్య అధికంగా ఉందని, డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని, వాటర్ ట్యాంక్ దగ్గర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, కొండపై నుంచి రోడ్డు మార్గం మెట్లు సమస్య అధికంగా ఉందని , డ్రైనేజీ సమస్యలు, వీధిలైట్లు సమస్య వుందని, దేవస్థానం నుంచి ఎవియన్ కాలేజీ దారిలో పొదలు ఎక్కువగా ఉన్నాయని వాటిని తొలగించాలని, కోడిపందాలు వీధిలో సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, కొత్త జాలారిపేటలో మంచినీటి సరఫరా సమయాన్ని పెంచాలని , పార్కింగ్ సమస్యలు, డ్రైనేజీ, మెన్ హోల్స్ సమస్య , ఇంటి కోలాయిలు మంజూరు చేయాలని, బెల్లం వినాయక గుడి దగ్గరలో గల అంగన్వాడి కేంద్రం సదుపాయాలు పెంచి, ఆధునికరించాలని, వార్డ్ బాయ్ లైన్ లో వాటర్ కనెక్షన్ ఇప్పించాలని, ఇంటి పట్టాలు ఇప్పించాలని, వడ్డీ పోలమ్మ అమ్మవారి దేవాలయం నిర్మించాలని, వార్డ్ బాయ్ లైన్ లో చెట్టులు కొట్టించాలని, ఇబ్బంది పడుతున్నారని ,బోడి బంగాళా సమస్య , రాజక వీధి లో సులభ కాంప్లెక్స్ స్థానంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోరారు. రోడ్లు, డ్రైనేజీ , యు జీ డి సమస్యలు గుర్తించారు .కోడిపందాలు వీధి, జాలారిపేట, వార్డ్ బాయ్, తాడివీధి ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి అధికారులకు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తో పాటు, ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు నెరవేర్చి తీరుతానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో

జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ప్రభుత్వ సిబ్బంది ,వివిధ విభాగాల అధిపతులు, స్థానిక కార్పొరేటర్ ,మాజీ కార్పొరేటర్లు, కూటమి వార్డు అధ్యక్షులు ,వివిధ పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపకార్ కప్- సీజన్ 2 మెగా క్రికెట్ టోర్నీ ఈ నెల 20 నుంచి ప్రారంభం

12 రోజుల పాటు క్రికెట్ పండగ -



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార్ కప్-2024 సీజన్ 2 మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు అందచేసే టీ షర్ట్ ను ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు విడుదల చేశారు ఆరిలోవ లోని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి జరిగే టోర్నమెంట్ లో 24 ఫ్రాంచైజీలు నుంచి 450మంది ప్లేయర్ల పాల్గొంటున్నారని పేర్కొన్నారు. పినాకల్ మైదానంలో మ్యాచ్ లు జరుగుతాయిని ప్రతి మ్యాచ్ కు లైవ్ ఉంటుందని చెప్పారు. ప్రముఖ సినీ నటులు ఉపేంద్ర బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న టోర్నమెంట్ లో విజేత జట్టు కు లక్షా 20వేల రూపాయలు, రన్నర్ జట్టు కు 60వేల రూపాయలు, తృతీయ జట్టు కు 30వేలు రూపాయలు ప్రైజ్ మనీ ఇస్తున్నట్టు పేర్కొన్నారు.

యువత చెడు దారిన పట్టకుండా పెద్ద ఎత్తున స్పోర్ట్స్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నవంబర్ లో రాష్ట్ర స్థాయి వాలిబాలీ పోటీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు క్రీడలు వలన మనస్సు ఉల్లాసంగా ప్రశాంతంగా ఉంటుందని చెప్పారు. డాక్టర్స్, జర్నలిస్టుల, అధికారులు తదితర ఆరు జట్లు తో ఫ్రెండ్లీ మ్యాచ్ కూడా నిర్వహిస్తున్నట్టు చెప్పారు పినాకల్ మైదానంను క్రికెట్ స్టేడియంగా తీర్చి దిద్ది యువత కు అంకితం చేయాలని ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేనేజర్ సుధీర్, 24 ఫ్రాంచైజీల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

# మోటర్ యూనియన్ డ్రైవర్లకు అవగాహన సదస్సు



**అనంతగిరి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ పర్యటక కేంద్రమైన బొర్రా గృహాలు వద్ద శనివారం నాడు అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు బోర్ర మోటార్ యూనియన్ వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి లైసెన్సులు, బ్యాడ్జీలు, వాహనాల పత్రాలు సక్రమంగా ఉంచుకొని వాహనాలు నడపాలని వాహనానికి సంబంధించిన ఏ ఒక్క పత్రాలు లేకపోయినా ఆ వాహనాన్ని నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.అదేవిధంగా మాదక ద్రవ్యాలు గంజాయి,రంగు రాళ్ల వంటి వ్యాపారాలు చేసినట్టు సమాచారం తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అదేవిధంగా వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారు చూడవలసిన ప్రదేశాలు సక్రమంగా చూపించి వారి గమ్యం చేరుకునే లాగా చూడాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది బొర్రా మోటర్ యూనియన్ ప్రెసిడెంట్ డుంబారి.శ్యామ్ వైస్ ప్రెసిడెంట్ రాంబాబు తదితర మోటర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# అవిటి తనం అనేది శరీరానికి సంబంధించింది కాని మనస్సుకు కాదు

శాతవాహన ఎక్స్ ప్రెస్ స్టేషన్లో వచ్చి ఆగింది. ఖమ్మంలో అది ఎక్కువసేపు ఆగదు. వే గంగా కదిలి ఆఖరి బోగి ఎక్కింది చిత్ర. ఇంటర్మీడియట్ స్పాట్ కి అందుకోవాలంటే, ఆ ట్రైన్ లో వెళితేనే టైంకి స్పాట్ సెంటరుకి చేరు కోగలదు. ఆ బోగి లో కూడా సీట్స్ ఏమి ఖాళీగా లేవు. ఇంత లో ఎవరో

"మాడం" అన్న మాట వినిపించింది.

"మీరు ఇక్కడ కూర్చోండి" సీట్ ఆఫర్ చేసిన ఆ వ్యక్తి కేసి చూసింది.

ఇరవై ఏళ్ళు ఉంటాయేమో. సన్నగా, ఎండుపుల్లలా వున్నాడు.

అంత సన్నటి మనిషిని చిత్ర ఎప్పుడు చూసి వుండలేదు.

చిత్ర వెంటనే తేరుకొని, వెళ్లి కిటికీ ప్రక్కన సీట్లో కూర్చొని, "నిలబడ్డావెందుకు, నువ్వు కూడా వచ్చికూర్చో" అన్నది సీట్ ఆఫర్ చేసిన అతని కేసి చూస్తూ.

మామూలువాళ్ళు అంత ఈజీగా తేరుకునేవాళ్ళు కాదు. చిత్ర టీనేజ్ పిల్లల టీచర్. అందుకే అతనిని చూడగానే కలిగిన భావాలను దాచుకోగలిగింది.

ఆ అబ్బాయి, "ఫర్వా లేదు మాడం, మీరు కూర్చోండి" అన్నాడు నమ్రతగా.

"సీట్ వున్నప్పుడు నువ్వు నిల్చోవడం దేనికి? వచ్చి కూర్చో"

ఆ అబ్బాయి సంకోచంగా వచ్చి తనకు తగలకుండ కూర్చున్నాడు మేడం నన్ను ఎవరు పక్కన కూర్చోనివ్వరు కూర్చోరు మేడం మా నాన్న తప్ప అతన్ని చూస్తూ, ఎదుట కూర్చున్న వ్యక్తికేసి చూసింది.

ఏదో జుగుప్స లాంటి భావం అతని మొహంలో కదలాడింది. మనిషి బాహ్య రూపానికి ఎంత ప్రాధాన్యం ఈ లోకంలో ! అనుకొన్నది చిత్ర.

**"నీ పేరేమిటి?"**

"నిశాంత్ మేడమ్"

"ఎవరైనా ఏమయినా అడిగినప్పుడు వాళ్ళకేసి చూస్తూ మాట్లాడాలి!" నవ్వుతూ అన్నది....

**సరే మేడం**

ఆతను తలెత్తి ఆమె కేసి చూశాడు. అతని కళ్ళల్లో యేదో తెలియని బాధ.

చిత్ర అతన్ని పరీక్ష గా చూసింది. ఎండుపుల్లలాంటి, నల్లటి శరీరం లోతైన కాంతి లేని కళ్ళు, సన్నని ఎముకలాంటి ముక్కు. ముందుకు పొడుచుకు వచ్చిన చెవులు, ఏ కోశాన ఇరవైఏళ్ళ యవ్వనపు ఛాయలేని , మెరుపు లేని శరీరం. జాలేసింది చిత్రకు.

ఎటువంటి భావాలు తన మొహం లో కనపడనీయకుండా, "డిగ్రీ చేస్తున్నావా?" అని అడిగింది.

"అవునండి, బి.ఏ ఇంగ్లీష్ లిటరేచర్"

"గుడ్, తెలుగు సాహిత్యం చదువుతావా,! ఇంగ్లీష్ ఒక్కటేనా ?"

"అప్పుడప్పుడు తెలుగు సాహిత్యం చదువుతుం టానండి."

'అలా కాదు, మాతృ భాష రానివారు పర భాషలో ప్రావీణ్యం సాధించలేరు" అంటూ ఏ ఏ రైటర్స్ సాహిత్యం చదవాలో అతనికి సజెస్ట్ చేసింది. అతను ఎంతో శ్రద్దగా ఆమె చెప్పిన పేర్లన్నీ నోటుబుక్ లో నోట్ చేసుకొన్నాడు.

అతను వరంగల్ డిగ్రీ కాలేజీలో చదువుతున్నాడు. హాస్టల్లో తోటి విద్యార్థులెవరూ అతనితో స్నేహం చేయటానికి సుముఖత చూపించే వారు కాదు. ఇంట్లో కూడా అంతే. అక్క, అన్న తనని దగ్గరకు రానివ్వరని, తమ్ముడని చెప్పుకోవటానికి సిగ్గుపడతారని చెప్పాడు. ఆ మాట చెబుతున్నప్పుడు అతని కళ్ళల్లో నీళ్లు!

చాల బాధ అనిపించింది చిత్రకు "మీ అమ్మా, నాన్న ఎలా వుంటారు నీతో?" అడిగింది.

"అమ్మ తరచూ తిట్టిపోస్తుంది. నన్నెక్కడికీ తీసుకు పోయేదికాదు. తిట్టినందుకు మళ్లీ ఏడుస్తుంది."

"నాన్న ఎలా వుంటారు నీతో?"

"మా నాన్నకి చాలా ప్రేమ నేనంటే నాన్న నన్ను బాగా చదువుకోమని చెబుతారు." తండ్రి గురించి చెబుతున్నప్పుడు అతని కళ్ళల్లో వెలుగు. "అసలు నేను పుట్టగానే పాలివ్వకుంటే, వాడే పోతాడు అని ఇరుగు,పొరుగు వారు అందరూ మా అమ్మకు సలహా ఇచ్చారట కానీ నాన్న అందుకు ఒప్పుకోలేదు 'వాడలా పుట్టడానికి వాడు కారణం కాదు' అంటూ నన్ను మా అమ్మ దగ్గిర పడుకోబెట్టారట. అసలు నేను బ్రతుకుతానని ఎవరూ అనుకోలేదట మేడం, అంత బలహీనంగా వుండేవాడినట."

"మాడం, అన్నీ ఉన్న పిల్లల్ని ఎవరైనా ప్రేమిస్తారు, నాన్న ప్రేమే లేకపోతే నేనెప్పుడో చనిపోయేవాడినండి. మా నాన్న ఇంట్లో వున్నప్పుడు నన్ను ఎవరూ ఏమీ అనరు మేడమ్. నాన్న మాత్రం నన్ను చాలా ప్రేమగా చూస్తారు."

"మొదట నన్ను నాన్న హాస్టల్ లో జాయిన్ చేసారు, కాని నాతో ఎవ్వరూ ఫ్రెండ్షిప్ చేసేవారు కాదు. నా రూమ్మేట్ గా ఉండటానికి ఎవరూ ఇష్ట పడలేదండి. నాన్న నా బాధ చూడలేక ఆయన ఫ్రెండ్ ఇంట్లో ఒక రూమ్ రెంట్ కి తీసుకొన్నారు. నన్ను బాధపడవద్దని, బాగా చదువుకోమని చెబుతారండి. నాకు చాలా సార్లు నేను బ్రతికి ఏమి సాధించాలి ఈ శరీరంతో అని అనిపిస్తుందండి."

"అలా అనకూడదు", చిన్నగా మందలించింది.

వరంగల్ వచ్చేదాకా ఆ అబ్బాయి యేదో ఒకటి చెబుతూనే వున్నాడు. చిత్ర స్టేషన్ దాటి ఆటో ఎక్కుతుండగా అడిగాడు,

"సాయంత్రం మళ్ళీ ఇదే ట్రైన్ కి వెళతారా మేడమ్" అని!

"అవును", ఒక నిమిషం ఆలోచించి "సాయంత్రం కలుద్దాం", అన్నది. నిశాంత్ మొహం పువ్వులా విచ్చింది.

సాయంత్రం అతను నిజంగానే ఆమెకోసం ఎదురుచూస్తూ కనిపించాడు.

చిత్ర "ట్రైన్ లేట్ అట కదా" అన్నది.

"అవును, మేడం"

"కాంటీన్ కి వెళదామా?"

"నేనా ! మీతోనా ?"

"ఏం? వెళదాం పద!"

కాంటీన్లో అందరూ ఆమెకేసి విచిత్రంగా చూడసాగేరు స్నాక్స్, కాఫీ కి ఆర్డరుచేసి బిల్ పే చేసింది.

"ఈ స్కెలిటన్ ఫ్రెండ్ ఎక్కడ దొరికాడు నీకు" అంటూ తోటి లెక్చరర్స్ ఎగతాళి చేసినా చిత్ర పట్టించుకోలేదు.

ఆమెతో స్పాట్ పూర్తయ్యేవరకు నిశాంత్ ఆమెతో రోజూ ట్రావెల్ చేసాడు.

ఓ రోజు ఒక సుభాషితాన్ని ఆమెకి చూపించి దాని అర్థం అడిగాడు.

**"వ స్త్రేణ వపుషా వాచ**
**విద్యయా వినయేనచ**
**వ కారః పంచభిర్యుక్తః**
**నారో భవతి పూజితః"**

చిత్ర ఆ ఐదు 'వ' కారాలు గురించి చెప్పింది అతనికి. పరిశుభ్రమైన వస్త్రాలు, ఆరోగ్యవంతమైన మంచి శరీరాకృతి, మంచి మాట, వినయము తో కూడిన విద్య , ఈ ఐదు 'వ' కారాలు కలిగిన వ్యక్తి ఈ సమాజంలో గౌరవింపబడతాడు అని వివరించి చెప్పింది.

ఆమె వివరిస్తున్నప్పుడు నిశాంత్ ఆమెకేసి తదేకంగా చూడసాగేడు .

"ఏమిటి, అలా చూస్తున్నావు?"

"మీరు ఈ సుభాషితానికి బాగా సరిపోతారు మేడమ్!"

చిత్ర అతని లోని ఆత్మన్యూనతా భావాన్ని పసిగట్టింది."మీ స్కూల్ లో, కాలేజీ టీచర్స్ అంతా చాలా అందంగా వున్నారా?" అడిగింది.

"లేదు" అన్నట్టు తలూపాడు.

"అందంగా లేకపోయినా, వాళ్ళ లోని విద్వత్తు ను కదా మనం గౌరవించేది, నువ్వు ఇంతవరకు డిస్టింక్షన్ స్టూడెంట్ వి. వినయము, వివేకం తో కూడిన జ్ఞానం ప్రపంచాన్ని జయింపచేస్తుంది నిశాంత్, నిన్ను నువ్వు తక్కువ చేసుకొని బ్రతకకు, అందరికీ అన్ని లభించవు, ఆ అయిదు 'వ' కారాల్లో నీకు లేనిది ఆ రెండోది. అని నువ్వు బాధపడుతున్నావు, నీ చుట్టూ వున్న ప్రపంచం ఆ ఒక్క లోపాన్నికూడా విస్మరించేలా ఎదగాలి నువ్వు." అన్ని వున్నా ప్రేమ ఫలించలేదనో, యేవో చిన్న అపజయాలకు కూడా ఆత్మహత్యలు చేసుకునేవారు ఎంతోమంది. నీ కింకా నీ మీద నీకు కోపం కానీ, సమాజం పట్ల వ్యతిరేకత కానీ లేదు. ఈ ప్రపంచాన్ని నీ దారికి తెచ్చుకోవాలంటే నువ్వు బాగా చదువుకోవాలి. అందగాళ్ళకే ఈ సమాజంలో స్థానం అనుకొంటే అంతకంటే పిచ్చి ఆలోచన ఇంకొకటి ఉండదు. అలెగ్జాండర్ పొప్ , నియో క్లాసికల్ ఏజ్ పోయెట్, మూడు అడుగులు కూడా ఉండేవాడు కాదు, కాని ఎంత గొప్ప కవి అతడు! మన చుట్టూ మనకు స్ఫూర్తినిచ్చేవాళ్ళు చాలా మంది వుంటారు నిశాంత్, నువ్వు గమనించాలి, ఆ స్ఫూర్తి నీ గమనాన్ని నిర్దేశిస్తుంది "

నిశాంత్ కాసేపు తలవంచుకుని ఆలోచిస్తూ కూర్చున్నాడు

నిశాంత్ ఆమెతో అలా పదిహేను రోజులు ట్రావెల్ చేసాడు. ఎన్నో విషయాలు షేర్ చేసుకొన్నాడు. ఒక తల్లి చుట్టూ తిరిగే పసివాడిలా ఆమె చెప్పే ప్రతి మాటను శ్రద్దగా వినేవాడు.

నిశాంత్, " రేపటినుండి నేను రాను, త్వరలో నాపెళ్లి , తను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పని చేస్తారు." ఈ రోజే ఆఖరి రోజు అని చెప్పింది.

ఆమె ఇంక తనకు కనపడదని అర్థమయ్యింది నిశాంత్ కు కళ్ళలో నీరు చాలా బాదేసింది...

"మీతో ఒక సెల్ఫీ తీసుకోవచ్చా అమ్మా " మేడం

"అమ్మా" అనడం లో అతనిలోని ఆర్తి అర్థమై, "వై నాట్" అంటూ సెల్ఫీ దిగింది. ఆమె రైల్ దిగి వెళ్లిపోతుంటే, నీళ్లు నిండిన కళ్ళతో చూస్తూ ఉండి పోయాడు నిశాంత్. .

పదేళ్ల కాలగమనంలో చిత్ర ఇద్దరు బిడ్డల తల్లి అయ్యింది. భర్త తోపాటు దేశంలో ఎక్కడ పోస్టింగ్స్ వస్తే అక్కడ ఉండాల్సి వచ్చేది. నేవీ స్కూల్స్ లో ఉద్యోగం చేసేది. భర్త ఉద్యోగరీత్యా హైదరాబాద్ వచ్చారు. ఆ రోజు ఆడబిడ్డ కొడుకు రాహుల్ వచ్చి,

"మంచి మోటివేషనల్ స్పీచ్ వుంది వస్తారా " అంటూ వచ్చాడు.

ఆ రోజు భర్తతో కలిసి ఆ ప్రోగ్రాముకి వెళ్ళింది. హాల్ అప్పటికే దాదాపు నిండిపోయింది. లాస్ట్ రోలో సీట్స్ దొరకాయి, వక్త అప్పటికే స్టేజీమీద ఉన్నాడు. పరిచయ కార్యక్రమంలో యువత హెూరులో అతనిపేరు సరిగ్గా వినబడలేదు. యధాలాపంగా తలెత్తిన చిత్ర వక్త ని చూసి ఆశ్చర్య పోయింది.

కాషాయ దుస్తుల్లో నిశాంత్! సందేహ నివృత్తికోసం "అతని పే రేమిటి?"

"నిశాంత్ కృష్ణ ప్రభు!" చెప్పాడు రాహుల్.

సందేహం లేదు, ఆతను నిశాంత్, ఆహార్యం మారింది, అతని శరీరం మారలేదు. ఇస్కాన్ సభ్యుడయ్యాడు. తన జీవితాన్ని సవ్య దిశలో మళ్ళించాడు. దేశ, విదేశాల్లో మోటివేషనల్ స్పీకర్ గా పేరుతెచ్చుకొన్నాడు.

అతని స్పీచ్ మొదలయ్యింది. ఒక్కొక్క పరిచయం, మాట, జీవిత గమనాన్ని ఎలా మారుస్తాయో చెబుతూ అన్నాడు, "ఆ తల్లి పేరు ముఖ్యం కాదు, పదేళ్ల క్రితం, ఒక్క పదిహేను రోజుల ప్రయాణంలో నాలోని ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్ ని తొలగి పోయేలా చేసి , దిశా నిర్దేశం చేసిన తల్లికి వందనం"ఆమె నాపాలిట దేవత,నా మొదటి గురువు చిత్ర మేడం అంటూ,తల్లి తండ్రులకు ఇంకా ఇస్కాన్ గురువు కు కూడా నమస్కరించుతూ ప్రోగ్రాం ఆరంభించాడు. ఆద్యంతం సభ నవ్వులతో ముంచెత్తుతోనే , యువతరానికి కావాల్సిన మార్గదర్శకాలు సూచించాడు. నైతిక విలువలు పాటించడం ఎంత ముఖ్యమో చెప్పాడు. . సామాజిక బాద్యతలు ఏమిటో అవి ఎందుకు, ఎలా స్వీకరించాలో తెలియచేసారు.

చిత్ర కన్నీళ్లు బయటపడకుండా ఆపు కొని, అనుకొన్నది అతన్ని కలవాల్సిన అవసరమే ఇంక లేదు. అతడు తనకి గొప్పతనమంతా ఆపాదించాడు కానీ తాను చేసింది అణువంత. అతను ఆకాశమంత ఎత్తు ఎదిగాడు, ఇప్పుడా సుభాషితం లోని బాహ్య స్వరూపానికంటే అతని అంతర్ స్వరూపం విశ్వ విఖ్యాత మై, అతన్ని విశ్వ విజేతను చేసింది.

సభలోనుంచి బయటకు వెలుతున్నది నిశాంత్ చూసి మేడం అన్నాడు ఆగిపోయింది చిత్ర !మేడం మీకోసం ఎప్పుడు నా మనస్సు వెతుకుతూనే ఉన్నది మేడం ఒక్కసారి మీ పాదాభివందనం తీసుకుంటాను మేడం నేను ఈ స్థాయికి రావడం మీరే కళ్ళలో నీరు తిరిగాయి చిత్రకు ! మేడం మీలాంటి వారు సమాజం లో వేలల్లో ఒక్కరు ఉన్నా అవిటి వాళ్ళు ఎవరు వుండరు మేడం,అవిటి అనేవి శరీరానికి కానీ మనస్సుకు కాదని మీరు నిరూపించారు మేడం

చదువులు చెప్పే ప్రతి గురువులకు ఈ యదార్థ ఘటన అంకితం.

## విద్యుత్ చార్జీలు బాదుడు నుండి ప్రజలకు విముక్తి కలిగించండి : సిపిఐ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యుత్ చార్జీలు పెంచి, ట్రూఅప్ చార్జీలు భారం మోపి, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి ప్రజలపై భారాలు మోపవద్దని సిపిఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్టీ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 50 వేల కోట్లు భారాలు మోపిందని, కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చెయ్యడం ద్వారా 17 వేల కోట్లు అదనంగా భారం వెయ్యడానికి సిద్ధపడిందని ఇదికాకుండా ట్రూఅప్ చార్జీలు, ఇంధన చార్జీలు పెంచితే ప్రజలు ఇబ్బందులు పడతారని తక్షణమే విద్యుత్ చార్జీలు రద్దు చెయ్యాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరారు.

## పాఠశాల మరమ్మతులు తక్షణ చేపట్టండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట మండలం సింగవరం గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి అధికారులతో మాట్లాడి తక్షణమే మరమ్మతులు ప్రారంభించాల్సిందిగా అధికారుల్ని మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిన శ్రీను, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించిన నీలబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలోని 84 వ వార్డులో ఉన్న సిరసపల్లి సచివాలయాన్ని వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు సందర్శించి సమీక్ష నిర్వహించారు. సచివాలయ సిబ్బంది తో మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి సంబంధించి ఎంతమంది లబ్ధిదారులు అర్హులుగా ఉన్నారు. ఎంతమంది దరఖాస్తు చేసుకున్నా వివరాలను సచివాలయ కార్యదర్శులు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ కార్యక్రమాల్ని పారదర్శకంగా పథకాల ఎంపికలో ఎక్కడ రాజీ పడకూడదని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరగకూడదని, ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకునే పరిస్థితి ఉంటుందని మాదంశెట్టి తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం 6 గంటల నుండి పెన్షన్ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగే విధంగా ముందుండాలని నీలబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాలాపు మోహన్ సిరసపల్లి సన్యాసిరావు కసిరెడ్డి సత్యనారాయణ నీలకంఠరావు రమణ సురేషు తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు ప్రయాణంలో బాణాసంచా/ మంటలను మోసుకెళ్లడం శిక్షార్హమైన నేరం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పండుగల సీజన్ రావడంతో, భారతీయ రైల్వేలు తమ కుటుంబాలతో సీజన్‌ను జరుపుకోవడానికి వారి స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీని చూస్తోంది. మీ రైలు ప్రయాణంలో బాణసంచా తీసుకెళ్ళడం మిమ్మల్ని ఇబ్బందుల్లోకి నెట్టవచ్చు, ఎందుకంటే రైళ్లలో మండే వస్తువులు, ఫైర్ క్రాకర్లను తీసుకెళ్లడం రైల్వే చట్టం, 1989లోని సెక్షన్లు 164 ,165 ప్రకారం శిక్షార్హమైన నేరం. ఉల్లంఘించిన వారికి మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ. 1,000 జరిమానా విధించవచ్చు. లేదా రెండూ. రైళ్లలో లేదా స్టేషన్లలో ఇటువంటి వస్తువులను తీసుకెళ్లడం వల్ల భద్రతకు తీవ్ర ప్రమాదం ఉంది. రైళ్లలో లేదా స్టేషన్లలో క్రాకర్స్ లేదా ఏదైనా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే, రైల్వే సిబ్బందికి తెలియజేయాలి లేదా రైల్వే హెల్ప్‌లైన్ 139కి కాల్ చేయాలి, సహ-ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించబడుతోంది.

ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి, దీపావళి పండుగ సందర్భంగా రైళ్లలో బాణాసంచా లేదా ఇతర ప్రమాదకర వస్తువుల అక్రమ రవాణాను తనిఖీ చేయడానికి వాల్తెయిర్ డివిజన్ కఠినమైన తనిఖీలు మరియు నిరంతర నిఘా ప్రారంభించింది.

ఈ భద్రతా చర్యలతో పాటు, ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క వాల్తెయిర్ డివిజన్ రైల్వే స్టేషన్లలో బహిరంగ ప్రకటనల ద్వారా సమగ్ర అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది, పటాకులు తీసుకువెళ్లడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రయాణికులకు అవగాహన కల్పిస్తుంది. పార్శిల్ వ్యాన్‌లలో లోడ్ చేయబడిన పార్శిల్స్ మరియు లగేజీని సురక్షితంగా నిర్వహించడంపై దృష్టి సారించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

## నందనవనం పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నందనవనం నూకాంబిక నగర్ రోడ్డు కర్రివారి వీధిలో జరిగిన బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ దివ్య ఆశీస్సులతో అనకాపల్లి బుద్ధ పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్టు సారథ్యంలో త్రిపుర సుందరి పిరమిడ్ ధ్యాన కేంద్రం రెండవ వార్షికోత్సవము సందర్భంగా టిడిపి జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి,నందనవనం అధ్యక్షులు బొడ్డేడ మురళి సుందరి పిరమిడ్ ధ్యాన కేంద్రం వ్యవస్థాపకురాలు కోరిబిల్లి అచ్యుత నరసింగరావు ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డేడ మురళి మాట్లాడుతూ ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని ధ్యానం అనేది ఒక మానసిక సత్ప్రవర్తన అంటే సాధకుడు ప్రతీకార,యోచన బుద్ధి నుంచి అమితమైన విశ్రాంతి లేదా స్పృహను పొందడం.ధ్యానం అనేది పలు మతాలకు సంబంధించిన అంశం దీనిని పురాతన కాలం నుంచి సాధన చేస్తున్నారని అలాగే దీనిని మత సంప్రదాయాలకు అతీతంగా కూడా సాధన చేస్తున్నారని విస్తృత శ్రేణి ఆధ్యాత్మిక లేదా మనస్తత్వభౌతిక సాధనలు విభిన్న ధ్యాన సత్ప్రవర్తనలుగా ఉంటాయి అని వీటి ద్వారా అత్యుత్తమ చైతన్య స్థితిని పొందడం మొదలుకుని అత్యధిక ఏకాగ్రత, సృజనాత్మకత లేదా స్వీయ-స్పృహ లేదా సాధారణంగా ఒక విశ్రాంత , ప్రశాంతమైన మనస్సును పొందడం వంటి లక్ష్యాలను సాధించవచ్చు అని మురళి అన్నారు. అనంతరం సుందరి పిరమిడ్ ధ్యాన కేంద్రం వారు బొడ్డేడ మురళిని నందనవనం ముఖ్య సలహాదారులు కాండ్రేగుల భాస్కరరావు దుస్సాలువ వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధ్యానం చేస్తున్న మహిళలు పాల్గొన్నారు.

## మహా అన్నదానం కు ధన సహాయం చేసిన కంచర్ల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ విజయ దుర్గ అమ్మవారు శరన్నవ మహోత్సవాల సందర్భంగా,ఈ రోజు చిన్న వాల్తేరు, రెల్లి వీధిలో అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది దానికి ఉపకార్ ట్రస్ట్ అదినేత ,తెలుగు దేశం నాయకులు, ఏపీ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్ ,కంచర్ల అచ్యుత రావు గారు ధన సహాయం చేశారు, ఈ కార్యక్రమానికి ఉపకర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు, ఈ సంఘం అధ్యక్షులు చెన్న తిరుమల రావు మాట్లాడుతూ మాకు ఎన్నో విధాలుగా సాహయ సహకారాలు అందిస్తున్న కంచర్ల అచ్యుత రావు గారికి దుర్గమ్మ తల్లి ఆశీస్సులు వుండాలి అని ,ముందు సంవత్సరం డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం కు సహాయం చేశారు అని ,ఈ సంవత్సరం మాహ అన్న దానం కు సహాయం అందించారు అని ఇంతటి మంచి మనసున్న వ్యక్తి కి మా సంఘం ఎప్పటికీ రుణపడి వుంటాది అని అన్నారు. ఈ కార్యక్రమం కి విజయ దుర్గ అమ్మవారి సంఘ సభ్యులు,మరియు ఉపకార్ ట్రస్ట్ సభ్యులు ,అరుణ ,పద్మ, శరత్, రాజు, లక్ష్మీ,గణేష్, పాల్గొన్నారు.

## 3వ జోన్ లో 21వ తేదిన పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలో పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగునని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్ ప్రసాద్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

జీవీఎంసీ టీఎస్సార్ నుండి హై లెవెల్ రిజర్వాయర్ కి వచ్చే ప్రధాన పంపింగ్ మెయిన్ లైన్ మంచినీటి సరఫరా చేయు పైపు లైను మరమ్మతులకు గురైనందున తేదీ 21.10.2024 సోమవారం దిగువ తెలుపబడిన ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. వార్డు నెంబర్ 22-%\% లో టైమ్స్ ఆఫ్ ఇండియా, సిద్ధార్థ నగర్, వార్డ్ నెంబర్ 24- %\% లో పాత రేసపువాని పాలెం, వినాయక నగర్, తులసిపేట, స్వర్ణ భారతి స్టేడియం ఏరియా, వార్డు నెంబర్ 27 లో అశోక్ నగర్, రామా టాకీస్ రోడ్, శ్రీనగర్, బుదిల్ పార్కు రోడ్, రెడ్డి ఆసుపత్రి రోడ్, శ్రీనగర్ సాయిబాబా టెంపుల్ రోడ్, ద్వారకా నగర్ రోడ్ నెంబర్ 1 నుండి 6 లైన్ల వరకు, అమర్ నగర్ చర్చ్ రోడ్డు, సిబిఎం కాంపౌండ్, రామా టాకీస్ లేడీస్ గేట్ రోడ్, మొదలైన చోట్ల తాగునీటికీ అంతరాయం కలుగుతుందన్నారు.

కావున ప్రజలకు తాగునీటికి అసౌకర్యం కలగకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందని, కావున నగర ప్రజలు తాగునీటికి కలుగు అసౌకర్యానికి సహకరించవలసిందిగా జీవీఎంసీ కమిషనర్ వారి తరపున కోరడమైనదని కార్య నిర్వాహక ఇంజనీరు తెలిపారు.

## అవంతి కళాశాలలో నూతన విద్యారుల ఆత్మీయ సమావేశం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాకవరపాలెం అవంతి కళాశాలలో 19 అక్టోబర్ 2024 అనగా శనివారం నాడు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతూ ఒక సమావేశం (ఇండక్షన్ మీట్) ఏర్పాటు చేశారు.

అవంతి విద్యా సంస్థలు చైర్మన్ , మాజీ పర్యాటక శాఖ మంత్రి వర్యులు, శాసనసభ్యులు, ముత్తం శెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి, ముఖ్య అతిథిగా జెఎన్‌టియు, విజయనగరం రిజిస్ట్రార్, ప్రొఫెసర్ జి.జయ సుమ గారు, గౌరవ అతిథిగా విశాఖపట్టణం ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డా. అబ్రహం వర్గేశ్ మరియు ప్రత్యేక అతిధులుగా విశాఖపట్టణం 13వ, ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ శ్రీ నీరజ్ కుమార్, Xinthe టెక్నాలజీ మానవవనరుల శాఖాధికారి సురేష్ కుమార్ హాజరయ్యారు,

ఈ సమావేశాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థినుల ప్రార్థనా గీతం తో ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధి జెఎన్‌టియు, విజయనగరం రిజిస్ట్రార్, ప్రొఫెసర్ జి.జయ సుమ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఇంజనీరింగ్ విభాగాలలో విషయాలు పొందు పరిచారని, ప్రస్తుతం పెరుగుతున్న కంప్యూటర్ సాంకేతికతను అనుసరించి అన్ని ఇంజనీరింగ్ విభాగాలలో వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుపరిచారని తెలిపారు. అదే విధంగా విజ్ఞానాన్ని మెరుగు పరుచు కొనుటకు చాలా మార్గాలున్నాయని మనం చేయవలసిందల్లా అంకిత భావం తో చదవాలని, ఇంజనీరింగ్ డిగ్రీ తో పాటు ఏదైనా కొత్త విషయాన్ని నేర్చుకోవాలని అందుకుగాను ఎన్‌పిటిఎల్ వంటి కోర్సులు పూర్తి చేయాలని కోరారు. అలాగే 8 గంటలు విద్య అభ్యసన, 8 గంటలు నిద్ర, 8 గంటలు మిమ్మల్ని మీరు మెరుగు పరుచు కోవడం- 8/8/8 పద్ధతిని అనుసరించాలని సూచించారు.

అవంతి విద్యా సంస్థలు చైర్మన్, మాజీ పర్యాటక శాఖ మంత్రి వర్యులు, శాసనసభ్యులు, ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పోటీ పడుతున్నారని, అలాగే మన విజ్ఞానం మన అభివృద్ధికె కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని కోరారు. ప్రతీ ఒక్కరికీ వ్యక్తిత్వం ముఖ్యమని, ఏది కోల్పోయిన సంపాదించు కోవచ్చు కానీ వ్యక్తిత్వం కోల్పోతే సంపాదించు కోలేమని స్వామి వివేకానంద మాటలను గుర్తుచేశారు యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

గౌరవ అతిథిగా విశాఖపట్టణం ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డా. అబ్రహం వర్గేశ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ అంటే ఆక డిగ్రీ కాదని ఇంజనీరింగ్ విజ్ఞానం మన దేశం సంకేతికత లో అభివృద్ధిని చూచిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి వినూత్నంగా ఆలోచించాలని అందుకుగాను వివిధ మార్గాల ద్వారా జ్ఞానాన్ని పొందాలని ఆఊచించారు. అలాగే టీమ్ వర్క్ తో పనిచేయడం ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. కొత్త విషయాలు నేర్చుకోవడం నిరారంత ప్రక్రియ అలా కానప్పుడు ఉత్తమ పలితలను సాదించలేమని తెలిపారు.

విశాఖపట్టణం 13వ, ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, మనల్ని మనం నియంత్రించు కోవడం మీద మన భవిష్యత్తు ఆధారపడి ఉంటున్నది, చిన్న చిన్న లక్ష్యాలు పెట్టుకొని అవి సాధించడం వల్ల ఆత్మవిశ్వాసం పెరిగి విజయాలను అందుకోవచని సూచించారు

Xinthe టెక్నాలజీ మానవవనరుల శాఖాధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ నైపుణ్యం, విజ్ఞానం మరియు చేసే పనిలోఅనుభవం మంచి ఫలితాలు మెట్లు, మన భవిష్యత్తు మన చేతులలోనే ఉంది అలాగే మనం విషయ విజ్ఞానం, ఆచరణ విజ్ఞానం అభివృద్ధి చేసుకోవడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. సి . మోహన్ రావు మాట్లాడుతూ 25 సంవత్సల క్రితం గ్రామీణ ప్రాంతంలో కళాశాల స్థాపించి దిన దిన అభివృద్ధి చెందుతూ ఈరోజున కళాశాల స్వయం ప్రతిపత్తి సంపాదించింది, కళాశాల అభివృద్ధిని వివరించారు. అలాగే ముఖ్య అతిధులు తమ విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు మంచి విఆహాయలను సూచించినదుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వాలీ బాల్, ఖో ఖో, విద్యార్థినులకు త్రో బాల్, ఖో ఖో వంటి ఆటలపోటీలను నిర్వహించి, ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందచేశారు. అలాగే అవంతి కళాశాల ఎన్‌సిసి యూనిట్ 16 మంది ఎన్‌సిసి కాడెట్స్ కు బి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. అనంతరం అతిధులను ముత్తంశెట్టి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందచేశారు.

వాయిస్ అఫ్ వైజాగ్ సమీర్ & సింగర్ రేవతి గారితో ఏర్పాటుచేసిన సంగీత విభావరి విద్యార్థిని, విద్యార్థులను ఎంతగానో అలరించింది. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్రుతలూగించాయి. ఈ సమావేశం లో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది 2000 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి విగ్రహ ఆవిష్కరణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం పొట్నూరు సురేష్ కుమార్ తండ్రి గారి జ్ఞాకార్థం వాసవానిపాలెం, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ప్రాథమిక స్కూల్ ప్రాంగణంలో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ గం.8.45.లకు స్కూల్ హెచ్.ఎం., సత్యవాణి, స్కూల్ కమిటీ ప్రెసిడెంట్ భాస్కర్, బాబా బజార్ అధినేత రవికుమార్, కళింగ వైశ్యులు సంగ ప్రతినిధులు పి.సి.బి.రావు టి.కేశవరావు, టి.శివశంకర్, డోనార్స్ కుటుంబ సభ్యులు, స్కూల్ స్టాఫ్, స్కూల్ విద్యార్థులు సమక్షము లో వైభవంగా జరిగింది. నోట్ బుక్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

## గద్దర్ అన్న పాటలతో దుమ్ము దులుపుదాం రండి : ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ పిలుపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గద్దర్ అన్న పాటలతో పౌర గ్రంథాలయం 20-10-2024 ఆదివారం సాయంత్రం రెండు గంటల నుండి ఏడు గంటల వరకు అలరించబోతుంది గద్దర్ అన్నను గుర్తు చేసుకుందాం గద్దర్ అన్న పాటలతో దుమ్ము దులుపు దాం అని ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మజ్జి దేవిశ్రీ మాట్లాడుతూ గద్దర్ అన్న పాటలు వింటే నర నరాలు ఉక్రోషం పౌరుషం పోరాట తత్వం నిరంతరం గుర్తుకు వస్తాయని గద్దర్ అన్న పాటలు వింటూ నేను పెరిగానని దేవిశ్రీ అన్నారు అన్ని సమస్యల పైన గద్దర్ అన్న పాట రాశారని గుర్తు చేశారు గద్దర్ అన్న గొప్ప విప్లవ సాహిత్య కారుడని అటువంటి మహా మనిషిని మనమంతా స్మరిద్దామంటూ దేవిశ్రీ అన్నారు నిరంతరం తన పాట ద్వారా సమాజాన్ని మేల్కొల్పారని తన పాట ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారని మజ్జి దేవిశ్రీ అన్నారు ఈ కార్యక్రమానికి గద్దర్ కుమార్తె శ్రీమతి వెన్నెల వస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న వివిధ మేధావులు వివిధ సంఘాలు వివిధ కళా సంస్థలు ఉద్యమ నేతలు అంతమంది పాల్గొంటున్నారని దేవిశ్రీ అన్నారు.

## వినుడు వినుడు వాల్మీకి గాథ!



కరకు బోయడే అంతరించగా కవిగా ఆతడు అవతరించగా.. నవరసభరితం రాముని చరితం జగతికి ఆతడుపంచిన అమృతం...!

ఆదికావ్యాన్ని అందించిన ఆదికవి.. భారతీయ సంస్కృతిలో ఎప్పటికీ అస్తమించని రవి.. వాల్మీకి మహర్షి.. పూర్వాశ్రమంలో రత్నాకరుడు ఆ మహర్షి ఆశ్రమమే అయింది అంతటి మహారాణి సీతమ్మకు వనవాసాశ్రమ గుడి.. భూజాతకు అమ్మ ఒడి.. అచ్చోటనే చల్లారిందట శ్రీరామపత్ని మదిలో అలజడి అదే ఆ తల్లి పిల్లలకు బడి.. అక్కడ సదా శ్రీరామనామ సవ్వడి.. శ్రీరామభక్తుల సందడి..!

మహర్షి వాల్మీకి ఘంటంలో అమృతాన్ని మించిన సిరా అదే శ్రీరామాయణ సిరి.. సృష్టి ఉన్నంతకాలం నిలిచి ఉండే కావ్యం.. నాటికీ నేటికీ ఏనాటికీ రసరమ్యం.. నవ్యాతినవ్యం..!

వాల్మీకి విరచిత రామాయణంలో పాత్రలు.. ఏ ప్రాయంలోనైనా ఆదర్శప్రాయం.. ఒకే మాట ఒకే బాణం ఒకే పత్ని.. రాముని నియమం.. క్షమయా ధరిత్రి.. ఆ ధరిత్రికే పుత్రి తల్లి సీత.. పతి ఆనతి జవదాటని సాధ్వి ఇప్పుడా లక్షణమే అరుదై నివ్వెరపోతున్న పృథ్వి! అగ్రజునిలో జనకుని చూసే అనుజులు.. కలియుగంలో ఆస్తుల కోసం కుమ్ములాడుకుంటున్న దనుజులు.. నేటి తరంలో ఇలా ప్రతి పాత్ర అపాత్రమై.. ఆచారానికే రామాయణం ఆచరణకు డ్రామాయణం..!

రామాయణం కల్పితమని కొట్టిపడేసే కొందరికి.. ఇదిగో ఓ చిన్నమాట... మీ దృష్టిలో శ్రీరాముడు ఊహైనా వాల్మీకి వాస్తవమే కదా.. రాముని పాత్రే నిజమైన ఇజం.. ఏ యుగానైనా మనిషి ఎలా ఉండాలి.. ఎంత ఉన్నతంగా జీవించాలి రాముని రూపంగా నిర్వచించిన మహర్షి విలువలు పూజ్యమైన నేటి యుగంలో వాల్మీకి ప్రవచించిన రామరాజ్యం.. వాస్తవ సాధ్యమా..!?

వాల్మీకి రామాయణం ఏడు కాండలు.. ఇప్పుడున్నది అన్నిటా అరణ్యకాండ.. కొండొకచో కిష్కింద.. ఆపై యుద్ధకాండ..!

అంత గొప్పదని కోదండం రాసినందుకు నీకో దండం.. రాముని నీతి..నిరతి.. అనుసరిస్తే..ఆచరిస్తే.. ఎప్పటికైనా విజయం.. శ్రీరామునికి జయం..జయం..!

సురేష్ కుమార్ ఎలిశెట్టి,
విజయనగరం, 9948546286

## బిఎస్ఎన్ఎల్ టవర్ కేబుల్స్ చోరీ



**అనంతగిరి, (విశాఖ సమాచారమ్):** మండలంలో ఎగువ శోభ, కొండిబా పంచాయతీలలో సాడా, మర్దగూడ గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేశారు.వాటికి సంబంధించిన కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకొని పోయారు విషయం తెలిసిన బిఎస్ఎన్ఎల్ సూపర్వైజర్లు శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయగా ఎస్సై స్పందించి చోరీకి పాల్పడిన దుండగులను నిఘా ఏర్పాటు చేసి పట్టుకుంటామని విలేకరులకు తెలిపారు.

## లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పిలి జగన్ కోట్ని రాంబాబు సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

### ప్రారంభించిన పదో అదనపు జిల్లా జడ్జ్ శ్రీవిద్య



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి కోర్టు సముదాయంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పదో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ విద్య ప్రారంభించారు. కోర్టు మొత్తం క్లీన్ చేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సహకారముతో చేపట్టారు. ఈ సందర్భముగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యం అన్నింటి కన్నా ముఖ్యమని మన పరిసరాలను ఎప్పుడు శుభ్రం గా ఉంచులుకోవాన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ ధర్మారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ రమేష్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ విజయలక్ష్మి, అధ్యక్షులు ఎం జె వి ఎన్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.పాలెం పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించిన డిఎంఅండ్ హెచ్ ఓ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పి.ఎం.పాలెం పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి అక్కడ జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష చేసారు. వ్యాధి నిరోధక టీకాలు జరిగే ప్రాంతం రామాలయం ఏరియా అవుట్ రీచ్ సెషన్ సందర్శించారు. అక్కడ గల ప్రజలతో మాట్లాడి బేబి కి వేసిన వాక్సిన్ అడిగి తెలుసుకుని వాక్సిన్ షెడ్యూల్ గురించి తెలుసుకున్నారు మరియు వాక్సిన్ యొక్క పోటేన్సియల్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి ని మరియు సిబ్బంది అందరి యొక్క హాజరు, ఈహెచ్ఆర్ ఓపి సేవలు, ల్యాబ్ టెస్టు, మాతా శిశు ఆరోగ్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ వాక్సినేషన్ తగిన సమయంలో అందచేయాలని, అడల్ట్ బి.సి.జి. వాక్సినేషన్, మొదలగు వాటిపై సూచనలు చేసారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు విధిగా వేయాలని ఆదేశించారు.

ఈ సందర్భన లో డా.బి.ఉమావతి, డిపిఎంఓ, బి.నాగేశ్వర రావు, డిఇఎంఓ, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

# డయేరియా విషయంలో దుష్ప్రచారం

**విజయనగరం:** గత ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం అయ్యిందన్నారు. గుర్ల డయేరియా గురించి ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌తో కలిసి మంత్రి శ్రీనివాస్ కలెక్టరేట్‌లో శనివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. గుర్లలో ప్రభలిన డయేరియాను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు.

గుర్ల గ్రామంలో ఈనెల 14 వ తేదీన డయేరియా వ్యాధిని గుర్తించగానే ప్రభుత్వం అప్రమత్తమై, అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. వెంటనే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతోపాటు జిల్లా పంచాయితీ అధికారి, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిని హుటాహుటిన అక్కడికి పంపించి డయేరియా వ్యాధి ప్రభలడానికి కారణాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. హుటాహుటిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, గ్రామానికి చీపురుపల్లి నుంచి త్రాగునీటిని తెప్పించి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు. డయేరియా లక్షణాలు సుమారు 201 మందిలో కనిపించగా, వెంటనే చికిత్సను అందించామని, ప్రస్తుతం 40 మంది మాత్రమే స్వల్ప లక్షణాలతో చికిత్స పొందుతున్నారని వివరించారు. వీరిని కూడా ఈరోజు సాయంత్రం లేదా ఆదివారం ఉదయం ఇంటికి పంపించేస్తామని తెలిపారు. త్రాగునీటి పథకం నీటిని పరీక్ష చేయించామని, దానిలో ఎటువంటి వ్యాధి కారకాలు లేవని నిర్ధారణ అయ్యిందని చెప్పారు. గ్రామంలో భూగర్భ జలాలు కలుషితం కావడం వల్లే వ్యాధి వ్యాప్తి చెందిందని ప్రాథమికంగా గుర్తించామని చెప్పారు. దీంతో గ్రామంలో ఉన్న 277 బోర్ల నీటి వాడకాన్ని నిలిపివేశామని, కొన్ని బోర్లకు విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేశామని చెప్పారు. సుమారు 27 బోర్ల నీరు కలుషితం అయ్యిందని గుర్తించామని, వీటిని సూపర్ క్లోరినేషన్ చేశామని తెలిపారు.

గుర్ల గ్రామంలో సంభవించిన మరణాలకే డయేరియా కారణం కాదని మంత్రి తెలిపారు. మొత్తం 8 మంది మరణించినట్లు తెలిసిందని, అయితే వీరిలో కేవలం ఒక్కరు మాత్రమే డయేరియా చికిత్స పొంది, డిస్‌చార్జి అయిన తరువాత మరణించారని, మిగిలిన మరణాలకు ఇతర అనారోగ్యమే కారణమని మంత్రి స్పష్టం చేశారు. మరణాల విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం త్రాగునీటి సరఫరాను, పారిశుధ్యాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. జలజీవన్ మిషన్ పథకం క్రింద కేంద్రం సుమారు రూ.14000 కోట్లు మంజూరు చేయగా, కేవలం రూ.3,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, గ్రామీణ ప్రజలకు సురక్షిత త్రాగునీటిని కూడా అందించలేకపోయారని అన్నారు. గ్రామాల్లో సుమారు 80వేల టన్నుల చెత్త పేరుకుపోయిందని, దీనివల్ల వివిధ రకాల వ్యాధులు, పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలనుంచి చెత్తపన్ను వసూలు చేసినా, చెత్తను మాత్రం తరలించలేదని, ప్రస్తుతం పేరుకుపోయిన చెత్తను తరలించడానికి సుమారు రూ.1000 కోట్లు కావాల్సి ఉంటుందని అన్నారు. గత ఐదేళ్ల త్రాగునీటి ట్యాంకులను కూడా శుభ్రం చేయలేదని, తమ ప్రభుత్వం ఇప్పుడు చేపట్టిందని తెలిపారు. డయేరియా విషయంలో తప్పుడు ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దని ప్రతిపక్ష పార్టీలను మంత్రి కోరారు.



జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం సకాలంలో తీసుకున్న చర్యల ఫలితంగా కొద్దిరోజుల్లోనే డయేరియా వ్యాధి పూర్తిగా అదుపులోకి వచ్చిందని అన్నారు. వ్యాధి బయటపడిన వెంటనే గ్రామస్తులకు అందుబాటులో ఉంటుందన్న ఉద్దేశంతో గ్రామంలోనే యుద్ధప్రాతిపదికన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, చికిత్స ప్రారంభించామని చెప్పారు. రెండు పూటలా పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నామని, ప్రతీ 20 ఇళ్లకు ఒక ఏఎన్ఎంను నియమించి, మూడపూటలా ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్నామని చెప్పారు. గ్రామంలో భూగర్భ జలాలు కేవలం 15 అడుగుల లోతులోనే ఉన్నాయని, ఈ జలాలు కలుషితం కావడం వల్లే డయేరియా ప్రభలిందని నిర్ధారణకు వచ్చామని చెప్పారు. దీంతో మొత్తం గ్రామంలోని 277 బోరు బావుల వాడకాన్ని నిలిపివేశామని, సూపర్ క్లోరినేషన్ చేశామని వివరించారు. చీపురుపల్లి వద్ద నాగావళి నీటి పథకం నుంచి త్రాగునీటిని రప్పించి, గ్రామంలో సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వ్యాధి పూర్తిగా అదుపులోకి వచ్చిందన్నారు. గ్రామంలో పూర్తిగా సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు వైద్య శిబిరాన్ని, పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ముందు జాగ్రత్త చర్యగా చుట్టుప్రక్కల 15 గ్రామాల్లో కూడా వైద్యశిబిరాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మిడ్ డే మీల్ పథకము అమలులో ఉన్న తీరును పరిశీలించిన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి



**విజయనగరం:** ఆంధ్ర ప్రదేశ్ గౌరవ హైకోర్టు ఉత్తర్వులు ప్రకారము జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, బి సాయి కళ్యాణ్ చక్రవర్తి గారి యొక్క ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గారు శ్రీమతి కె విజయ కళ్యాణి గారు గత రెండు రోజులుగా నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మిడ్ డే మీల్ మధ్యాహ్న భోజన పథకము అమలులో ఉన్న తీరును, పాఠశాలలో ఉన్న వంట గదులను, స్టోర్ రూములను, ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పిల్లలకు అందుతున్న ఆహారము మెనూ ప్రకారము అమలు అవుతున్నదా లేదా అని పరిశీలించారు.నాణ్యమైన బియ్యము,పప్పు, ఆకుకూరలు, గుడ్లు అందుతున్నాయా లేదా అని వివరాలు సేకరించారు. వండిన ఆహారమును రుచి చూశారు.విద్యార్థులను తగినంత ఆహారము పెడుతున్నారా లేదా మరియు ఆహారం యొక్క నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. గత రెండు రోజులుగా 10 స్కూళ్లను తనిఖీ చేసినారు. స్కూళ్లలో వంట గదులు అపరిశుభ్రంగా ఉన్నట్టు గుర్తించారు,స్టోర్ రూములు గాని డైనింగ్ రూములు గాని లేవని హెడ్ మాస్టర్లు తెలియజేశారు. అందువల్ల వంటగదిలోనే బియ్యము పప్పు నిలవ ఉంచుతున్నట్లు, గుడ్లు ఆఫీసు రూముల్లో నిలవ ఉంచుతున్నట్లు ఉపాధ్యాయులు తెలియజేశారు. వంట చేస్తున్న వంట మనుషులతో లతో మరియు భోజన పథకము అమలు చేస్తున్న పొదుపు సంఘ కాంట్రాక్టర్లతో మాట్లాడారు. వంటగదిలను పరిశుభ్రంగా ఉంచాలని అయాలను వంట మనుషులను హెచ్చరించారు. వంటగదులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి మరియు డయేరియాకు గురవుతారని వారిని హెచ్చరించారు. తనిఖీ చేసిన అన్ని స్కూళ్ల యొక్క నివేదికలను హైకోర్టుకు పంపిస్తామని తెలియజేశారు.

## జివిఎంసి 3వ జోన్ లో వేలంపాట నిర్వహణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్ పరిధిలో వివిధ వాణిజ్య సముదాయాలలో ఖాళీగా ఉన్న దుకాణాలను 3 సంవత్సరములు కాలమునకు గుత్తకు ఇచ్చుటకుగాను వేలంపాటను తేదీ 30.10.2024 ఉదయం 11.00 గంటలకు విశాఖపట్నం ఆశీలు మెట్ట జోన్-3 కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు.

కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు నిబంధనకు లోబడి ఈ వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని, పూర్తి వివరాలకు జీవీఎంసీ జోన్-3 కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## విశాఖ డెయిరీ తగ్గించిన పాల ఉత్పత్తిదారుల ధరలను వెంటనే పునరుద్ధరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ డెయిరీ యాజమాన్యం పాల ఉత్పత్తిదారుల నుండి సేకరిస్తున్న పాలకు ధరలను తగ్గించడం పట్ల సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్ర అభ్యంతరం తెలియజేస్తుంది. నేడు వ్యవసాయ రంగం లాభసాటిగా లేకపోవడం వలన ఉత్తరాంధ్ర జిల్లాలోని సుమారు 3లక్షల మంది రైతులు పాడిపై ఆధారపడి ఆవులను మేపుకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ రోజు డెయిరీ ఇస్తున్న ధర ఏమాత్రం గిట్టుబాటుగా లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు.కనీసంగా ఆవుపాలకు లీటరకు 50 రూపాయలు, గేదె పాలకు లీటరకు 100 రూపాయలు ఇవ్వాలి. కానీ విశాఖ డెయిరీ యాజమాన్యం ఆవు పాలుకి లీటరు దగ్గర మూడు రూపాయలు తగ్గించడం వలన పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. పశుపోషణ వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ విశాఖ డెయిరీ యాజమాన్యం పాలసేకరణ ధరలు పెంచకుండా ధరలను తగ్గించడం దుర్మార్గం. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పాల ధరలను పెంచి పాడి రైతులను ప్రోత్సహించాల్సిన విశాఖ డెయిరీ యాజమాన్యం పాలసేకరణ ధరలను తగ్గించడంతో పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారు. రైతులతో సంప్రదించకుండా ఏకపక్షంగా సేకరణ ధర తగ్గించడం సరికాదు. గత రెండేళ్లుగా పాడి రైతులకు బోనస్ ఇవ్వకుండా తీవ్ర దోహం చేసింది. వెంటనే విశాఖ డెయిరీ యాజమాన్యం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని తగ్గించిన ఆవుల పాల ధరను పునరుద్ధరించకపోతే పాడిరైతులను సమీకరించి ఉద్యమిస్తామని సిపిఎం హెచ్చరిస్తుంది అన్నారు.

# పల్లె పండుగ - ప్రగతికి అండగా





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు "పల్లె పండుగ - ప్రగతికి అండగా" కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం, "పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు" ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అనకాపల్లి మండలం జగనాథపురం గ్రామంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు సీసీ డ్రెయిన్లు పనులప్రారంభ కార్యక్రమంలో బాగంగా పూజ కార్యక్రమంలో శాసనసభ్యులు కొణతాల మన ఎన్డీయే కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని పల్లె పండుగ వారోత్సవాలను విజయవంతం చేశారు.

# విద్యుత్ చార్జీల పై సిపిఎం ఆందోళన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఎం మధురవాడ జోన్ కమిటీ డిమాండ్ చేసింది.

ట్రూ అప్ చార్జీల రూపంలో ప్రజలపై భారాలు వేయడానికి ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఏ పి ఈ పీ డీ సి ఎల్ జోన్ 3 కార్యాలయం మధురవాడ యెదుట సిపిఎం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్ల కార్డులు ప్రదర్శించి, విద్యుత్ భారాలు వేసే ప్రతి పాదనలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి డి అప్పలరాజు మాట్లాడుతూ ఇప్పటికే అనేక రూపాల్లో పెరిగిన కరెంటు చార్జీలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.తెలుగు దేశం,జనసేనా,బీజేపీ కూటమిని గెలిపిస్తే కరెంటు చార్జీలు పెంచ బోమని స్పష్టంగా చంద్రబాబు నాయుడు గారు హామి ఇచ్చారనీ తెలియజేశారు.ఇప్పుడు ట్రూ అప్ చార్జీలు 8,114 కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయడానికి డిస్కం లు ఏ పి ఈ ఆర్ సీ కి ప్రతి పాదనలు పంపినా, ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది అని తెలియ చేసారు.విపరీతంగా పెంచుతున్న విద్యుత్ చార్జీల వలన చిన్నతరహా పరిశ్రమలలో పనిచేసే కార్మికులు,వృత్తి దారులు ఉపాది కోల్పోతున్నారని తెలియ జేశారు. పేద,మధ్యతరగతి ప్రజలు విద్యుత్ భారాలతో ఆవేదన చెందుతున్నారని అన్నారు.కూటమి పార్టీలను గెలిపిస్తే, ప్రజలకు కరెంటు చార్జీలు పెంచడమంటూ జరగదని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలనీ డిమాండ్ చేశారు.అలా కాదని ఇచ్చిన మాట తప్పితే ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తారని హెచ్చరించారు.ధర్నా అనంతరం ఇ ఇ పి శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రాజ్ కుమార్,కే నాగరాజు,ఎస్ పైడితల్లి, ఏ గురుమూర్తి రెడ్డి, సీహెచ్ శేషు బాబు,డి కొండమ్మ,బి భారతి,పుష్ప, కే పద్మ,ఆర్ జగదీష్,టీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లెబెన్స్ హిల్స్ సంస్థను సందర్శించిన సివిల్ కోర్టు జడ్జీ శ్రీమతి వెంకట శేషమ్మ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ శ్రీమతి వెంకట శేషమ్మ ఏం వి పి కాలనీలో ఉన్న లేబెన్స్ హిల్స్ సంస్థను ఈరోజు సందర్శించారు . పిల్లతోనూ, సిబ్బంది తోనూ మాట్లాడారు. సంస్థ కార్యదర్శి లక్ష్మీ సంస్థ కార్యక్రమాల్ని వివరించారు.

## పాట కోసమే బ్రతికిన గద్దర్ ఎయు వైస్ ఛాన్స్ లర్ శశిభూషణరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గద్దర్ జీవించినంత కాలం పాట కోసమే బ్రతికాడని ఆంధ్ర విశ్వకల పరిషత్తు వైస్ చాన్సిలర్ జి శశిభూషణ్ రావు అన్నారు ఈ సందర్భంగా ఈరోజు తన చాంబర్లో గద్దర్ అన్న యాదిలో పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా శశిభూషణ్ రావు మాట్లాడుతూ గద్దర్ మనమధ్య లేకపోయినా గద్దర్ సాహిత్యం ఎప్పుడు సామాన్యుల గుండెల్లో నిలిచి ఉంటుందని అన్నారు అనేక సామాజిక రుగ్మతులపై గద్దర్ పాటలు రాశారని గద్దర్ సాహిత్యాన్ని శశిభూషణరావు గుర్తు చేశారు తెలుగు రాష్ట్రాలలో ఆయన కాలు పెట్టని ప్రదేశం లేదని ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఆయన సభలు సమావేశాలు అనేకం జరిగాయని అన్నారు శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరులో గద్దర్ కృషి అచంచలమైనదిని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు ఆచార్య రాజు,ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా చర్యలను నిర్లక్ష్యం చేస్తూ, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న కేంద్ర ప్రభుత్వం

### రైల్వేలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలోనే అతిపెద్ద ప్రయాణ వ్యవస్థ ప్రపంచంలోని 4వ పెద్ద రైల్వే అయన ఇండియన్ రైల్వేలో భద్రతా చర్యలు పాటించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఫలితంగా ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. 2023 - 24 సంవత్సరంలో 40 ట్రెన్ ప్రమాదాలు జరిగి 313 మంది ప్రయాణికులు 4 గురు రైల్వే ఎంప్లాయిస్ మరణించారు. వేలాది మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. ఇది భద్రతా విషయంలో రైల్వే యాజమాన్యం వహిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. రైల్వే 3 లక్షలకు పైగా ఖాళీగా ఉన్నాయి. ప్రధానంగా సేఫ్టీ విభాగంలో పనిచేస్తున్న స్టేషన్ మాస్టర్స్ సిగ్నలర్, డ్రైవర్లు, గార్డ్స్, టెక్నీషియన్స్ తదితర విభాగాలలో ఎక్కువగా ఖాళీలు ఉన్నాయి. సేఫ్టీ విభాగంలో శిక్షణ పొందిన కార్మికులను వినియోగించకుండా ప్రైవేటైజేషన్ పేరుతో అడ్డ మీద కూలీలను తీసుకొచ్చి పనిచేస్తున్నారు. నాశిరకమైన పరికరాలను వాడుతున్నారు అప్డేట్ అవుతున్న టెక్నాలజీ పై ఉద్యోగులకు సరైన శిక్షణ ఇవ్వడం లేదు. రైల్వే పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న ఉద్యోగుల పైన విపరీతమైన పని భారం పడుతుంది. సేఫ్టీ విషయంలో మెయింటెన్సును ప్రాపర్ గా చేయకుండా షార్ట్ కట్ మెథడ్స్ ఉపయోగిస్తున్నారు. ఈ అంశాలపై రైల్వే బోర్డు చైర్మన్ రైల్వే మినిస్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి స్పందన లేదు ప్రమాదాలు జరిగినప్పుడు వేసినటువంటి వివిధ కమిషన్లు ఇచ్చిన రిపోర్టర్ ను కూడా అమలు చేయకుండా బుట్టదాఖలు చేస్తున్నారు. ఫలితంగానే రైల్వేలో ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. ప్రజల ప్రాణాలు ఫణంగా పెడుతున్నారు. వందే భారత ట్రైన్లంటూ ప్రచారం తప్ప ప్రయాణికుల యొక్క భద్రత పైన సౌకర్యాల పైన ఎటువంటి శ్రద్ధ లేదు. మరోపక్క ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి సాధారణ భోగిలను తగ్గించి రిజర్వేషన్ల పేరుతోటి ఆదాయాలు పెంచుకునే మార్గాలను అన్వేషిస్తున్నారు . వయో వృద్ధులు ఇతరులకు ఇచ్చే రాయితీలపై కోతలు పెడుతున్నారు. నేషనల్ మోనిటైజేషన్ పైప్ లైన్ పేరుతో రైల్వే స్టేషన్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి యూజర్ చార్జీల పేరుతో ప్రయాణికులపై విపరీతమైన భారాలను మోపుతున్నారు. ముందు ఉచితంగా లేదా నామినల చార్జీలు ఉండేటువంటి రైల్వే స్టేషన్లో వెయిటింగ్ రూమ్, పార్కింగ్లో తదితరములు ఇప్పుడు ప్రయాణాలకు భారంగా తున్నాయి.

రైల్వేలో దేశవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఈ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు ఏవి అమలుకోవటం లేదు. సంవత్సరమునకు ఒక సారి చెల్లించాల్సిన బోనసులను చెల్లించడం లేదు పని ప్రాంతాలలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస భద్రత సౌకర్యాలు చేపట్టడం లేదు. స్టేషన్ మెయిన్ మున్సిలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులను సగానికి సగం తగ్గిస్తున్నారు. కాంట్రాక్టు మారినప్పుడల్లా కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తూ వారికి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు చట్ట ప్రకారం వాళ్లకు వర్తింప చేయాల్సిన వర్క్ మెన్ కాంపెన్సేషన్ చట్టాన్ని అమలు చేయడం లేదు విధి నిర్వహణలో కాంట్రాక్ట్ కార్మికులు మరణిస్తే కుక్క చనిపోయిన గొడవల పడిన చందంగా ఎటువంటి నష్టపరహారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కార్మికుల యొక్క జీతాల నుండి కట్ చేస్తున్న పీఎఫ్ డబ్బులను వారి యొక్క పిఎఫ్ అకౌంట్ లలో జమ చేయడంలో అవినీతి జరుగుతుంది ఈఎస్ఐ పేరుతో డబ్బులు కట్ చేసినప్పటికీ వారికి కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు. ప్రధాన యజమానిగా కార్మిక చట్టాలను కనీస సౌకర్యాలను అమలు చేయాల్సినటువంటి రైల్వే అధికారులు కాంట్రాక్టులతో కొమ్ముకై కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారు సమస్యలపై కనీస వేతనాలపై ప్రశ్నించిన కార్మికులను తొలగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కార్మికుల ఐక్యతను దెబ్బకొట్టే కుట్రలు చేస్తున్నారు. రాబోయే కాలంలో ప్రయాణికులకు భద్రత సౌకర్యాలు పాటించాలని, మరియు రైల్వేలో జరుగుతున్న ప్రైవేటైజేషన్ కు వ్యతిరేకంగా, నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కాంట్రాక్టు కార్మికుల యొక్క సమస్యలు హక్కులపై దేశవ్యాప్త క్యాంపియన్ నిర్వహించబోతాఉన్నాం. డిసెంబర్ 20న ఢిల్లీలో రైల్వే రక్షణ, ప్రజల భద్రత పర్మినెంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కన్వెన్షన్ నిర్వహిస్తున్నాం ఈ కన్వెన్షన్ లో కార్యాచరణ రూపొందిస్తాం.

ఈ సమావేశంలో జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కోఆర్డినేషన్ కమిటీ ఆల్ ఇండియా కన్వీనర్ డి రమేష్ బాబు, ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు వివిఎల్ నరసింహులు, బి. మధు, శ్రీహరి ఆచార్య హైజాక్ ఖలీల్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్ గారు, జిల్లా కార్యదర్శి బి. జగన్ గారు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఓ. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వాతావరణ మార్పులు మరియు భారతీయ వ్యవసాయం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2024 ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ ఆర్థిక పరిశోధన కేంద్రం., భారత ప్రభుత్వ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తో కలిసి, "వాతావరణ మార్పులు మరియు భారతీయ వ్యవసాయం: సుస్థిర పద్ధతులు" అంశంపై సింపోడియంను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిపుణులు, పరిశోధకులు మరియు పండితులు పాల్గొని, వాతావరణ మార్పులు మరియు భారతీయ వ్యవసాయంపై దాని ప్రభావాన్ని, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ పై దాని ప్రభావాన్ని చర్చించారు.

ఈ సింపోజియంలో కళాశాల కళల మరియు వాణిజ్యాల కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. నరసింహ రావు ముఖ్య అతిథిగా పాల్గొని వాతావరణ మార్పుల కారణంగా సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవసరాన్ని హైలైట్ చేశారు. డాక్టర్ టి.వి.ఎస్. రావు, మాజీ డైరెక్టర్, ఏఈఆర్‌సీ, వ్యవసాయంలో వాతావరణ మార్పులతో కూడిన సవాళ్లను మరియు అవకాశాలను వివరించారు. శ్రీ జె. మోహన్ రావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ఎపిసిఎన్ఎఫ్, వాతావరణానికి అనుగుణమైన వ్యవసాయ విధానాల అన్వయం పైన అనుభవాలను పెంచుకున్నారు.

కినోట్ అడ్రస్ ను ప్రొఫెసర్ సాంబ మూర్తి, ఆంధ్ర విశ్వవిద్యాలయ, సహకార మరియు అనువర్తిత ఆర్థిక శాస్త్ర శాఖ మరియు CESS, హైదరాబాద్ మాజీ ప్రొఫెసర్, సాంకేతిక మరియు విధానంలో సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యాన్ని వివరించారు.

డాక్టర్ కె. అదిశేషు మరియు డాక్టర్ కె.వి. గిరిబాబు AERC పరిశోధకులు, పాల్గొని, ప్రత్యేక ప్రాంతీయ సమస్యలపై చర్చించారు మరియు వ్యవసాయ రంగంలో సుస్థిరత కోసం వినూత్న పరిష్కారాలను పంచుకున్నారు.

## పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి... ఎమ్మెల్యే పంచకర్ల





**పరవాడ,(విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతి లో ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కు మహిళలలు హారితి పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతి వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మపాలెంలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పంచాయతీల అభివృద్ధికి 4, 500 కోట్లు కేటాయించారని ఈ నిధులతో ప్రతి పంచాయతీలను సిసి రోడ్లు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని అన్నారు. మత్స్యకారులకు పార్మసిటి లో ప్యాకేజీ , ఉపాధి అవకాశాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైలా జగన్నాధరావు ,మాజీ ఎంపిపీలు ,మాదంశేటి నీలబాబు ,మానవరపు అప్పలనాయుడు,తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను , ఎంపిటీసి అర్జిల్లి దేవిరవి, బంగారు రాజు ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న , వైస్ ప్రెసిడెంట్ పెంటయ్య,మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు ఎంపీడీవో , ఈవోఆర్డి , ఇంజనీరింగ్ అధికారులు ,డ్వాక్రా సీఏ లు ,అంగన్ వాడీ కార్యకర్తలు ,సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న సమారాధనకు రూ.15000 విరాళం అందజేసిన వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గ 39వ వార్డు చిలకపేటలో జరుగుతున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాల అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే, ఆ నియోజక వర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.15000 విరాళం అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం ఉదయం దక్షిణ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్ సమక్షంలో చిలకపేటలో ఏర్పాటుచేసిన దేవి నవరాత్రి నిర్వాహకులకు రూ.15000 నగదును వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. ముందుగా ఈనెల 20 తేదీన ఆదివారం మధ్యాహ్నం అన్న సమారాధనను వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించాలని ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ చిలకపేట యువకులు, మహిళలు కలిసి నిర్వహిస్తున్న ఈ దసరా ఉత్సవాలు అంబరాన్నంటాయన్నారు. అమ్మవారి కరుణాకటాక్షం వారందరికీ కలగాలని ఆకాంక్షించారు. వాసుపల్లి గణేష్ కుమార్ అధికారంతో సంబంధం లేకుండా అందిస్తున్న సేవలు, సహాయ సహకారాలు పట్ల కమిటీ సభ్యులు, దక్షిణ నియోజకవర్గ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆదినారాయణ, ఆదిలక్ష్మి, రాజేష్, ధనరాజు అప్పలరాజు, గంగిరి నూకరాజు, వైసిపి నాయకులు గనగళ్ల రామరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇ వి ఎం గొడౌను తనిఖీ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇ వి ఎం గొడౌను ను డిప్యూటీ చీఫ్ ఎన్నికల అధికారి మరియు రాష్ట్ర ఇ వి ఎం నోడల్ అధికారి కె. విశ్వేశ్వరరావు, జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణన్ తో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీచేసారు. గొడౌను సీళ్లను, సిసి కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసారు. అగ్నిమాపక పరికరాలను ఇ వి ఎం గొడౌను బయట కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యకమంలో జిల్లా రెవిన్యూ డివిజినల్ అధికారి బి. దయానిధి, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్.వెంకటరమణ, అనకాపల్లి తహాశీల్దారు, విజయ కుమార్, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బిశ్రీనివాసరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, సిపిఎం ప్రతినిధి అల్లు రాజు, బిజెపి ప్రతినిధి టి.నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి షణ్ముఖ్, ఐఎన్ సి ప్రతినిధి టి.రమణ పాల్గొన్నారు.

## ఐటీ మంత్రి లోకేష్ ను కలిసిన సురేంద్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, శాఖ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తన రెండు రోజుల పర్యటన ముగించుకొని వెళుతున్న సందర్భంలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మల్ల సురేంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసినప్పుడు నుండి ఆంధ్ర రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురావాలని, కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని , మీరు చేస్తున్న కృషికి అభినందనలు తెలియ చేస్తున్నామన్నారు. అలాగే ప్రజా దర్బార్లో సమస్యలు పరిష్కరించడంలో మీరు చేస్తున్న కృషికి రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, మరియు రాష్ట్రం మొత్తం మీద తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఎన్నో సంవత్సరాల నుండి కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలు, నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారని, వీలైనంత తొందరగా పార్టీ కోసం, విధేయులుగా ఉన్న వాళ్ళని గుర్తించి మంచి గౌరవం దక్కేలా చొరవ చూపాలని సురేంద్ర నారా లోకేష్ కి తెలియజేశారు.

## బాల బాలికల చెస్ జట్ల ఎంపిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా 14 సంవత్సరాలలోపు 17 సంవత్సరాలలోపు మరియు లోపు బాల బాలికలకు చెస్ పోటీలు జీవీఎంసీ మెయిన్ హై స్కూల్ అనకాపల్లి నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి విశాఖ అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎంపికని శనివారం నిర్వహించడం జరిగి%శీ%ది. సుమారుగా 350 మంది బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల నుండి ఉమ్మడి విశాఖ జిల్లా బాలబాలికల చెస్ జట్ల ఎంపిక జరుగుతుందని స్కూల్ గేమ్స్ సమైక్య కార్యదర్శి మోటూరి వెంకట నాగేశ్వరరావు ,దేవుడు బాబు తెలియజేశారు.

## వరద బాధితుల కోసం రూ.25లక్షల సాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయార్థం దాతలు తమ వంతు సాయాన్ని అందజేస్తూనే ఉన్నారు.

వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ తరపున ఆ సంస్థ గౌరవ అధ్యక్షుడు కోయల వెంకటరెడ్డి రూ.25 లక్షల చెక్కును మంత్రి లోకేష్ కు అందజేశారు. విరాళాన్ని అందజేసిన కల్చరల్ సెంటర్ సభ్యులకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.